ఆదివారము

Reg. No. M. 4479 3,15486

ఆంధ్రపత్రిక

విడిపత్రికఅణా

Fou der: K. NAGESWARA RAO.

Editor: S. SAMBHU PRASAD.

Vol. 1 * ANDHRA PATRIKA, MADRAS, SUNDAY, 22-11-42 * No. 24

ఇండియా మంత్రికి ఉద్వాసన: బాధ్యత అధికారంగల ప్రజాప్రభుత్వం: రాజప్రతినిధి నాయకత్వాన అఖిలపక్షసభ

ట్యునిస్, బిజర్టా

(*)

నాజీ రక్షణ సేనలపై దాడి

జర్మనుటాంకుల నష్టము

లండను, నవంబరు 22:—

శనివారంరాత్రి ట్యునిసు, బిజర్టాలను రక్షించుచున్న జర్మను సేనలమీదికి మిత్రమండలి సేనలు విసురుకొని పోయినట్లు ఉత్తరాఫ్రికా మిత్రమండలి ప్రధానకార్యాలయము వార్త దెల్పుచున్నది. అక్షీయసేనలను అణచివేయుటానికి బ్రిటిషు అమెరికా ప్రధాన సేనలు యీ రంగమున దుమికెను. నవంబరు 18 వ తేదీని శత్రువులో జరిగిన పోరాటములో జర్మను నిడియంటాంకులు 30 లో 11 నాశము జేయబడెను.

శుక్రవారం సాయంత్రం శత్రు విమానములు ఆల్జీర్సుపై దాడి జరిపెను.

ఫ్రెంచిసేనల ప్రతిఘటన

ట్యూనిసుకు దక్షిణంగా రెండు వందల మైళ్లదూరంలోనున్న గాబిసుపట్ట తీరమున అక్షీయసేనలు దిగ ప్రయత్నించగా ఫ్రెంచి సేనలు తిరగగొట్టినట్లు ఆల్జీర్సు రేడియో తెలుపుచున్నది.

శత్రుదాడులు లేవు

నిన్నటిరోజంతా శాంతంగా ఉన్నట్లు, శత్రువు దాడి నేమిన్నీ జరపనట్లు ఫ్రెంచి ప్రధాన కార్యాలయం ప్రకటించినట్లుగా మొరాకో రేడియో తెల్పెను.

జర్మను స్థావరములపై దాడి

ట్యునిసులో ముఖ్యమైన అడ్డదారులను బ్రిటిషు, ఫ్రెంచి, అమెరికను సైకులు పట్టుకొన్న పిదప ట్యునిసుకు 30 మైళ్ళమారములోనున్న జర్మను స్థావరములపై బ్రిటిషు అమెరికా సైనికులతో ప్రక్కనుండి పోరాడుచున్న ఫ్రెంచిదళము దాడిజరిపెనని ఉత్తరాఫ్రికా ప్రధానకార్యాలయమునుంచి ప్రకటన వెలువడినది.

జెనరలు వాన్ జాగు మరణం

కేపుటవును, నవంబరు 21:—

యుద్ధప్రారంభంలో దక్షిణాఫ్రికా యూనియను ప్రధానమంత్రిగా నున్న జెనరలు హెర్ట్జాగు నేడు శనివారం 78 వ యేట చనిపోయెను. ఆయన 16½ యేండ్లు వరుసగా యూనియను ప్రధానమంత్రిగా నుండెను.

భారతసమస్యాపరిష్కారానికి సర్ సప్రూ సూచనలు

దేశంలో అల్లరులు అంతమొందవలెనను విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 21:—

సర్ తేజ్ బహదూర్ సప్రూగారు పత్రికా ప్రతినిధులతో సంభాషిస్తూ భారతరాజ్యాంగ పరిష్కారాన్నిగురించి ఈ విధంగా చెప్పారు:—

"గవర్నరు జనరలు జాతీయప్రభుత్వానికి అధిపతిగావుండి, కాంగ్రెసుతోసహా సర్వపక్షముల సమావేశాన్ని ఏర్పాటు చేయవలెను. అలాంటి సర్వపక్షసమావేశాన్ని ఏర్పాటు చేసేట్టయితే, కాంగ్రెసు శాసనోల్లంఘనాన్ని విరమించవలసినదిగా రాజప్రతినిధి ఒకవరకు విధించటం జరుగుతుంది. శాంతి, సామరస్యాలకోసం కాంగ్రెసు తప్పకుండా శాసనోల్లంఘనాన్ని విరమించాలని నానిశ్చితాభిప్రాయం.

కాంగ్రెసు శాసనోల్లంఘనం ప్రారంభించితిరదా?

"అసలు కాంగ్రెసువారు శాసనోల్లంఘనాన్ని ప్రారంభించారా?" అని ఒక విలేఖరి అడుగగా సర్ సప్రూగారిలా సమాధానం చెప్పారు. "శాస్త్రోక్తంగా కాంగ్రెసు శాసనోల్లంఘనాన్ని ప్రారంభించిందా ప్రారంభించలేదా అని కాదు నేను అంటున్నది. శాసనోల్లంఘనాన్ని ప్రారంభించటానికి కాంగ్రెసుకు స్వాతంత్ర్యం లేకపోవచ్చు. ఐనా, అఖిలభారత కాంగ్రెసు సంఘంవారుచేసిన తీర్మానం వున్నదిగదా!"

గాంధిజి అభిప్రాయం

"నేను సైనసూచించిన పద్ధతిగా రాజప్రతినిధి చర్య గైకొనునట్టి అవకాశం కనుపించనందున, నేనే స్వయంగా నిఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయటానికి ప్రయత్నిస్తున్నాను. గత జులై నెలాఖరున ఇండోరునుండి ఈ సూచనను చేసివున్నాను. నా సూచనను చదివి గాంధి మహాత్ముడు వర్ధానుంచి నాకొక ఉత్తరం వ్రాశాడు. అఖిలపక్ష సమావేశం జరపటం వల్ల ఆట్టే ప్రయోజనం వుంటుందని తాను నమ్మబంలేదనీ, ఐనా నేను (సర్ సప్రూ) గనక అలాంటి సమావేశం జరిపేట్టయితే తాను (గాంధిజీ) సర్వవిధాలా సహాయపడగలనని మహాత్ముడు ఆ ఉత్తరంలో తెలియజేశాడు. ఆలాంటిసమావేశమే జరిగివుండినట్టయితే గాంధిమహాత్ముడు ఆ సమావేశానికి తప్పక హాజరై చేయదగినసహాయం యీవస్తూ లేవుండేవాడే అందుకు సందేహంలేదు.

విత్రులకు సప్రూగారి విజ్ఞప్తి

అఖిలపక్షసమావేశం జరపటానికి పూనుకోవలసిందంటూ పది, పన్నెండు రోజులుగా నాకు చాలామంది మిత్రులు రాస్తున్నారు. ఈ విషయమై శ్రీ సి. రాజగోపాలాచారిగారూ నేనూ మాట్లాడాము. వెంటనే ఇట్టివిధమ సమావేశం జరపటానికి సాధ్యపడగలదో కాదో నే చెప్పలేను. కాని శక్తివంచనలేకుండా ప్రయత్నం చేస్తున్నాను. అంబేద్కరునుంచీ తిరిగివచ్చిన ప్రోత్సాహం కలిగినట్టయితే సమావేశం అచిరకాలంలోనే జరగవచ్చు. అలాంటి సమావేశంజరగటమే సంభవించిన పక్షంలో మిత్రులు యావన్మందీ ముందుగా ఏవిధమైన నిర్ణయమూ చేసుకోకుండా సభకు హాజరుకావలె నని నా ప్రార్థన. ఒక్క నిర్ణయం మాత్రం చేసుకోవలసిన రాదనుకు. అదేమన 'గతాన్ని మరిచిపోవాలి. మనలోమన కొక ఒడంబడిక కుదిరితీరాలి.'

తాత్కాలిక ప్రభుత్వం

తాత్కాలిక జాతీయప్రభుత్వ నిర్మాణాన్నిగురించి తమఅభిప్రాయాలు తెలియజేస్తూ, కార్యనిర్వాహక వర్గానికి భారతీయులను నియమిస్తేచాలునా అన్న ప్రశ్నకు సర్ తేజ్ బహదూర్ గారిలా జవాబు చెప్పారు "ఈకార్యనిర్వాహకవర్గంయొక్క అధికారాలేమిటో, ఇండియా కార్యదర్శి చేతులలో ఏదేస్థాయిలో అధికారాలుంటాయో నాకు స్పష్టంగా తెలిస్తేనేకాని కార్యనిర్వాహకవర్గం భారతీయులపరం చేసినంత మాత్రాన్నే నేను తృప్తిపడబోను. కార్యనిర్వాహక వర్గాన్ని

(2 వ పేజి చూడుడు)

స్టాలినుగ్రాడు యుద్ధస్థితి

నాల్చికువద్ద పోరాటం సాగుచున్నది

మాస్కో, నవంబరు 21:—

స్టాలినుగ్రాడులోని ఫ్యాక్టరీల ప్రాంతంలో జర్మనుసేనలు కొలదిగా చిన్న ముఠాలుగావచ్చి ఎదిరించెను. నగరములోని ఇతర ప్రాంతాలలో ఉభయసేనలు ఫిరంగులను కాల్చెను. శత్రుసేనలు తరిమివేయబడెను.

నాల్చికువద్ద

నాల్చికునకు ఆగ్నేయంగా పోరాటము జ్వరుగుచునే యున్నది. ముమ్మారు శత్రువులు దండెత్తివచ్చిరి. ముమ్మారు తరిమివేయబడిరి. రెండు శత్రుదళములు ధ్వంసముచేయబడెను. 2 జర్మను టాంకులు, 10 బారీలు నాశనముచేయబడెను.

మోజ్జాయప్రాంతంలో రష్యనులే ఎదురుదాడి సాగించి 100 మంది శత్రుసైనికులను నాశనంచేసిరి.

టువాప్సీవద్ద రష్యనులు తమస్థానములను తాము కాపాడుకొనుచున్నారు.

రష్యా మధ్యరంగంలో వైటెస్కువద్ద చాటుమాటు పోరాటం చేసే రష్యనులు జర్మనుసైన్యానికి సామగ్రులు సప్లయిచేయు రయిలుబండి నొకదానిని పడగొట్టిరి. ఇంజనున్నూ 16 వాగనులున్నూ నష్టమైనవి.

మధ్యధరాలో ఆక్సిసునావల రాకపోకలకు ఉపద్రవము

బ్రిటిషు నౌకాశాఖ ప్రకటన

లండను, నవంబరు 21:—

మధ్యధరా సముద్రంలో నావల రాకపోకలకు ఉపద్రవము గలదని క్రొత్త విశేషములను నేడు అడ్మిరాలిటీశాఖ ప్రకటించెను.

ఆ ప్రకటనలో యిట్లుగలదు:—

జర్మను ఇటాలియను ప్రభుత్వములు ఫ్రాంసుతో జేసుకున్న సంధిని భంగపరచి మధ్యధరాతీరాన్ని ఆక్రమించెను. అందుచేత మధ్యధరాలో నావల రాకపోకలకు ఉపద్రవమున్న భాగముల సెక్కువ చేయవలసివచ్చినది. మధ్యధరాలో టర్కీకి సంబంధించిన సముద్రభాగములు తప్ప మిగతా ప్రదేశములయందు ఉపద్రవమున్నట్లు తెలియజేయబడినది. ఈ ప్రదేశము ఫ్రాంసు స్పెయిను సరిహద్దునుంచి స్పెయిను ప్రాంతముల సముద్రం అంచుమీదుగా మూడుమైళ్ల దూరముగానున్న ఒక స్థలమువరకు వ్యాపించినది. అది డిగ్రీసు అగ్రంనుంచి 0.90 డిగ్రీలలో నుండును. ఇటు ఆల్జీరియాతీరము వరకును అది వ్యాపించును. ఈ ప్రదేశంలో మిత్రమండలి ఉత్తరువులేనిదే ప్రవేశించిన ఓడలే వైనను ఉపద్రవమునకు పాలైన బాధ్యత ఆఓడలవారిదే.

ఈ ప్రకటనమీద రాయిటరు నౌకావిలేఖరిగ్రాస్తూ ఫ్రాంసు, ఇటలీ దక్షిణతీరములనున్న రేవులకు పోయే ఆక్సిలు నావలు పోకుండా బ్రిటిషునౌకాశాఖ మధ్యధరా మార్గమును మూసివేసినట్లు తెలుపుచున్నాడు. కొంతకాలంక్రింద అడ్మిరాల్టీవారొక ప్రకటన జేయుచు బెంగాజీనుండి బిజర్టావరకు, కార్సికా, సార్డీనియా సముద్రతీరము పొడుగునా నావలు పోవుట కుపద్రవమున్నట్లు సూచించిరి. ఇప్పుడుచేసిన ప్రకటన ప్రకారం ఒక్క స్పెయినుతీరముమాత్రము వదిలివేయబడినది. ఇప్పుడుపద్రవముగానుండు ప్రదేశము డిగ్రీసు అగ్రమునుంచి మైనార్కుకు తూర్పుగా ఒకపాయింటువరకు వ్యాపించి అక్కడనుంచి దక్షిణముగా ఆల్జీరియా తీరమున నున్న స్లీజ్ అగ్రమువరకు వ్యాపించును.

శత్రునావల నష్టము

మధ్యధరాలో తిరుగుచున్న బ్రిటిషు జలాంతర్గాములు శత్రువు టాంకరును ఒకదానిని రెండు డిస్ట్రాయర్లను ఒక స్లూప్ ఓడను ముంచినట్లు అధికారరీత్యా ప్రకటింపబడినది.

యూబోటు చర్య తగ్గినది

గత 48 గంటలలో పశ్చిమ మధ్యధరాలో యూబోటు చర్యలు స్పష్టంగా తగ్గిపోయినట్లు, రాయలు నౌకావిమాన దళములు జర్మను ఇటాలియను జలాంతర్గాములపైబాగా దెబ్బకొట్టినట్లు అడ్మిరలు కన్నింగాము శనివారం ప్రకటించినట్లు ఉత్తరాఫ్రికా మిత్రమండలి ప్రధాన కార్యాలయ ప్రకటనలో గలదు.

బూనా-గోనా వద్ద తీవ్రపోరాటం

శత్రువుకు గొప్పనష్టం

నైరుతిపసిఫిక్కు, నవంబరు 21:—

న్యూగినీలో కోస్తా వెంటనున్న బ్యూనాకున్న గోనాకున్న మధ్య జపానుసేనలతో ఆస్ట్రేలియను అమెరికనుసేనలు పోరాడుచున్నవి. శత్రువిమానాలు కూడా ఇచట యుద్ధరంగంలోనికి వచ్చినవి.

బూనా-గోనా ప్రదేశంలో పెద్దయుద్ధం జరుగుచున్నట్లు నైఋతి పసిఫిక్కు మిత్రమండలి ప్రధాన కార్యాలయంనుంచి నేడు ఆదివారంచేసిన ప్రకటనలోగలదు. నిన్నటిరోజంతా శత్రుస్థావరములపై బాంబులను వేసి రెండు శత్రువుల పైటర్లను కూల్చిరి.

జపాను సన్నాహాలు

బూనా-గోనావద్ద జపానుసేన చాలా పట్టుదలగా పోరాడుటకు నిశ్చయించుకొని కందకములను త్రవ్వుకొని, పెద్ద ఫిరంగులను అమర్చి యుద్ధము సాగించుచున్నది. చిన్న మరఫిరంగులను బ్రిటిషుసేన ఉపయోగించుచున్నవి. జపానువారి పోరాట విమానాలు పైనుండి మరఫిరంగులను కాల్చుచున్నవి.

యుద్ధప్రదేశము

బూనా-గోనా రస్తాకు ఎనువను బూనాకు 8 మైళ్లదూరంలో సాపూటా అనే గ్రామము కలదు. ఆగ్రామమునకున్న యీ బూనాగోనాకున్న మధ్యనున్న త్రికోణప్రదేశంలో యుద్ధం తీవ్రంగా జరుగుచున్నది. గిరివూ అనే నదిని దాటేచోట



సాపూటా అనే గ్రామముకలదు. అచట జపానుసేన చాలా బలంగా పాదుకొనియుండి పోరాడుచున్నది. ఆ నదిని అచట మిత్రసేనలు దాటవలసియున్నది.

తీవ్ర పోరాటం

న్యూగినీలో ఇంత తీవ్రపోరాటము ఇంతవరకు జరుగలేదు. జపానుసేన దమారమి

(4 పేజి చూడుడు)

బెంగాజీ ఆక్రమణ

(*)

సిసిలీలో విమానాశ్రయంపై బాంబులు

ఆగీడాబావద్ద శత్రుసేనలతో సంఘర్షణ

కైరో, నవంబరు 21:—

నిన్న ఉదయం బెంగాజీని బ్రిటిషుసేన ఆక్రమించెనని అధికారరీత్యా ప్రకటింపబడెను.

ఆగీడాబావద్ద జర్మనుసేనలు పోరాడవు

ఆగీడా బాయా వద్ద బ్రిటిషువారి పురోగమనసేన శత్రువుతో సంఘర్షించెను.

జర్మనుసేనలు ఆగీడాబావద్దనుంచి ఎల్ ఆగీలాకు పారిపోవుచున్నవి. అవి పారిపోవుటకై వ్యవధియుండు నిమిత్తము ఆగీడాబావద్ద బ్రిటిషుసేనలను కొలదిగా అరికట్టవలెనని కొంత జర్మనుసేన ఆగీడాబావద్ద ఉంచబడెను.

సిసిలీపై విమానదాడి

సిసిలీనుండి టునీసియాకు జర్మనులు విమానాలమీద కొత్తసైన్యములను యుద్ధసామగ్రులను పంపుచున్నారు. అందువల్ల సిసిలీలోని విమానాశ్రయములను శత్రువిమానాలకు అక్కరకు రాకుండా చెడగొట్టుటకై మాల్టానుండి బ్రిటిషుబాంబు విమానాలు నవంబరు 19 తేదీ గురువారంరాత్రి సిసిలీపై దాడి చెడలెను. సిసిలీలోని కాటానియా విమానాశ్రయంమీదను, ఆగస్టసుగెర్బినీ విమానాశ్రయంమీదను కోమిసోవిమానాశ్రయంమీదను బ్రిటిషుబాంబువిమానాలు బాంబులు వేసి, ఆ శత్రువిమానాశ్రయములను ధ్వంసంచేసెను.

నావల ముంపు

అచట సిసిలీవద్దనున్న రెండువేలటన్నుల శత్రునావమీద బాంబులన్నూ టార్పెడోలున్నూ ప్రయోగింపబడెను. అది మునిగిపోయెను. బాస్ అగ్రమువద్దనున్న మరొక విమానంమీద బ్రిటిషువిమానాలు మరఫిరంగులను కాల్చెను. 2 శత్రువిమానాలు పడగొట్టబడెను. ఈ విమానదాడులనుండి బ్రిటిషువిమానాలు భద్రంగా తిరిగివచ్చెను.

డిల్లిలో సర్ సప్రూ

అఖిలపక్షసమావేశం జరుపప్రయత్నం

(మా ప్రత్యేకవిలేఖరి)

న్యూఢిల్లీ, నవంబరు 21:—

సర్ తేజ్ బహదూర్ సప్రూగారు ఈ రోజంతా అనేకపనులు పెట్టుకున్నారు. ఈ ఉదయం మొట్టమొదట కార్యనిర్వాహకవర్గంలోని భారతీయసభ్యులతో మాట్లాడుతారు. న్యూఢిల్లీలో రాజకీయవర్గాలు యెక్కువ ఉత్సాహమేమీ కనపరచటం లేదు. రాజగోపాలాచారిగారు గాంధిజీని చూచేమయమై రాజప్రతినిధి నిర్ణయాన్ని కార్యనిర్వాహకవర్గం యావత్తూ, పుమ్మడిగా ఆమోదించినట్టు స్పష్టంగా తెలియటంచాత, కార్యనిర్వాహకవర్గంలో కొందరైనా రాజప్రతినిధి నిర్ణయాన్ని మార్పించటానికి ప్రయత్నంచేస్తారేమోనని యిదివరకు పెట్టుకొన్న ఆశలంతరించినవి.

ప్రజాభిప్రాయాన్ని కూడదీసి కనీసం కాంగ్రెసేతరులందరుచేరి ఏకాశయాన్ని ప్రకటించటానికి తోడ్పడుతుందన్న ఆశతో సర్. సప్రూగారు మాత్రం అఖిలపక్ష సమావేశానికి గట్టిగా ప్రయత్నిస్తూనే వున్నారు.

సి. ఆర్- ఇంగ్లాండు ప్రయాణం

ఎమెరీగారిసమాధానాలు ఎంతపెడగావున్నా రాజగోపాలాచారిగారిని ఇంగ్లండు వెళ్లమని వారి మిత్రులు వారిని బలవంతపెట్టుతూనే వున్నారు. ఐతే వారు పాసుపోర్టుకోసం దరఖాస్తు పెట్టుకోటానికి ఇంకా నిశ్చయించారోలేదో తెలియదు. సప్రూగారు జిన్నాగారిని కలుసుకోటంలేదు. ఈ మూరు రాజప్రతినిధినికూడా సందర్శించరు.

పరిష్కారం అసాధ్యమని ఊరకుండకూడదు

రాజీప్రయత్నాలుసాగింప సి. ఆర్. దృఢసంకల్పం

మద్రాసు, నవంబరు 21:—

తన భవిష్యత్తు కార్యక్రమము గూర్చి యునైటెడ్ ప్రెస్ ప్రతినిధి ప్రశ్నింపగా శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఈ క్రింది విధమున చెప్పిరి:—

ఎన్నిఅవాంతరము లేర్పడినను రాజీకై కృషిసలుప నేను సంకల్పించుకొనియున్నాను. బ్రిటిషుప్రభుత్వం నిజముగ అధికారమును భారతీయులపర మొవర్పరచు అభిప్రాయము తెలిపి చేతులుముడుచుకొని యూరకుంటట నేడు భారతరాజకీయములలో పరిపాటియగుచున్నది. ఈ విధమున ప్రవర్తించువారు సంపూర్ణముగ దేశభక్తిగల వారనికూడ తలపబడుచున్నారు.

ఇది తప్పుపద్ధతి. అధికారమును వదలుకొనుటకు ఇష్టపడని బ్రిటిషుప్రభుత్వమును లొంగదీయు విషయమై మనదృష్టిని కేంద్రీకరించుట అవసరము. బ్రిటిషువారు న్యాయము కలుగజేయుదురను నమ్మకం నశించినందువల్ల శత్రువును మనదేశమునకు ఆహ్వానించుట అవివేక కార్యమని అందరు అంగీకరించుచున్నారు. యుద్ధము ముగియువరకు ప్రస్తుతపు ఏర్పాటులే నిలవియుండుట భావ్యమని డాక్టరు అంబేద్కరుగారు తలచుచున్నారు. కాంగ్రెసువారు అవలంబించుచున్న విధానపు ఫలితముకూడ ఇది యే దేశంలో వ్యాపించిన భిన్నదృక్పథములలోను యుద్ధానంతరసమస్యా పరిష్కారము సాధ్యమగ నున్నది.

జాతీయప్రభుత్వం విప్లవకపూర్వం యుద్ధం ముగిసిన!

ప్రస్తుతము అధికారమునందున్న రాజప్రతినిధి కార్యవర్గం మారవలెను. దీనిస్థానే ప్రజాప్రతినిధులతో కూడిన ప్రభుత్వం ఏర్పడవలెను. ఈ ప్రజాప్రభుత్వం అసంతృప్తికరమైనదిగ నుండవచ్చును, అయినను ఫర్వాలేదు. యుద్ధము ముగియువరకే ఈ ప్రభుత్వం అధికారమునందుండును. యుద్ధం ముగియుసరికి భారతదేశంలో ప్రజాప్రభుత్వమే లేకున్న అని దేశభవిష్యత్తుకు తీరని నష్టము కలుగజేయు అంశముగ నుండును. కావున అన్ని పక్షములవారు అసంతృప్తి ప్రకటనతో దూరకుండక సముచిత పరిష్కారమునకు పూనుకొనిన అనుకూలఫలితములు కలుగునని నాకు నమ్మకమున్నది.

గర్భిణి స్త్రీలకు కల్పతరువు వంటిది

లైఫ్రన్ నంబరు 2 (LIFRON No. 2) గర్భము గరించియున్న కాలములో యీ ఔషధమును ఒక సీసా వాడినచో, గర్భిణితోనున్న కాలములో వచ్చు సమస్త బాధలును శమించి సులభముగాను, కష్టములేకుండాను ప్రసవమగుటయేగాక సంపూర్ణమైన ఆరోగ్యమును, ఆయుర్దాయము గల్గిన శిశువు పుట్టుటంటి చక్కని స్థితిలో పుట్టుట నిశ్చయము. ప్రతిగృహస్థులిలాంటి సందర్భమందు తప్పక కొనవలసినది. గర్భిణీ స్త్రీలకేకాకుండ బాలింతలకు గొప్పగా తోడ్పడియున్నారు. స్త్రీ ప్రపంచమున కిది వరప్రసాదము.

సీసా రు. 5-0-0, అర్ధ సీసా రు. 2-8-0.

శివర్ అండు కో., తణుకు.

FRENCH POLISH FOR POLISHING FURNITURE MADE FROM DENTURED SPIRIT CHARMINAR BRAND SIMPLEX SIMPLEX REGD. MANUFACTURED BY E.P.C. TRADE MARK

నైజాము డొమినియనులకు సోల్ ఏజంట్లు

సేమనల్ ట్రేడింగ్ యేజన్సీస్, 61, జేకు స్ట్రీట్, సికింద్రాబాద్.

రు. 100/-లు బహుమతి
సంతానసమస్యకు
స్టాకిస్టా

సంతానసమస్యకు అమోఘమైన మందు బహిష్టు ఆపదు. మందు మాత్రలు చాలా వేలకొలది మందికి అభిప్రాయించి, ఒక సంవత్సరానికి పోవుచున్నవి. రు. 2-4-0. మూడు సంవత్సరాలకు రు. 5-0-0. అయిదు సంవత్సరాలకు రు. 10 0 0 మంచి జీతము, కమీషనుతోపాటు ఏజంట్లు కావాలి. M (2-65)

MAGIC CURE MEDICINE SUPPLY CO. (A. P. M.)
P. B 203, Lahore.

వ్యక్తిగత

నారాయణగారైన, వయస్సు 65 సంవత్సరముల వయస్సుగల నందూరు విజయరావయ్యగారు అతిశ్రద్ధతో ఇప్పటికి 7 సంవత్సరముల క్రితము అందిగావదలి ఇంత వర్షము కనబడలేదు. వారు పరలోకగతులైనట్లు వీరికివల్ల తెలియచున్నది. యెవ్వరు కాపాయస్త్రీలను వరించుచుండెడివారు. తమ్ముడితమతో కొంచెము వుంటుగావుంటూ నడచువారు. వారిని గురించి పూర్తి వివరములు 15 రోజులలో నాయెవైనా యీ క్రిందివిలాసమునకు తెల్పిన యెడల రు 10.0-0 (పది రూపాయలు) బహుమానం యివ్వబడును. బంధము } నందూరు వెంకటరత్నం
14-11-42 } C/o బిట్టూరు వామారావు సర్కిల్ పేట మచిలీపట్నం.

పెండరు నోటీసు

పెద్దాపురం మునిసిపాలిటీ

ఇందు మూలముగ తెలియజేయునదేమనగా, 1942-43 సంవత్సరపు రోడ్డు పనులు వగైరా చేయుటకు రిజిష్టరు కాబడిన కంట్రాక్టరులు 30-11-42 తేదీ సాయంత్రం 3 గంటలకు కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరుగారికి పెండర్లు దాఖలు చేయవచ్చును. అదే దినమున సాయంత్రం 3.30 లకు పెండర్లు తెరువబడును. మునిసిపల్ కౌన్సిల్ 14-11-42 తేదీ నాడు 383 రు రిజల్యూషన్ నమోదించి ప్రతి పెండరు దారు మునిసిపలు ఆఫీసులో రు 10 లు జమకట్టి తనపేరు రిజిష్టరు చేయించుకొనిన గాని పెండరు దాఖలుచేయుట కర్హుడు కాడనేరడు. మెడ్యూలు 'ఎ'-పనులు భూమితో, పెండరు ఫారములు, షరతులు మొదలయినవి ఆఫీసు కామములో రోజుదినమునకైనను మునిసిపల్ ఓవర్సీరువద్ద కొరకును.

పెద్దాపురం, } (సం.)
మునిసిపాలిటి } జె సాంబయ్యచౌదరి,
16-11-1942. } కమీషనర్ అండు స్పెషల్ ఆఫీసరు.

టెండరు నోటీసు

ద్వారకా తిరుమల దేవస్థానం

ద్వారకా తిరుమలలో వేంచేసి యున్న శ్రీ వెంకటాచలస్వామివారికి యాత్రికులవలన వెల్లించబడు కొప్పు కత్తిరింపులన్నూ శ్రీ స్వామివారి మామిడి తోటలోని మామిడికాయల ఫలసాయమున్నూ నుద్ద, జోనుకు, తుంగేడుచక్కెర, లేలచక్కెర, పుచ్చిగింజలు - ది 9-11-42 తేదీ లగాయతు 30-6-43 తేదీ ఆఖరువరకు తపరపు చేయుకొనుటకు గాను ది 30-11-42 తేదీన మధ్యాహ్నం 2 గంటలు లగాయతు దేవస్థానం ఆఫీసు యెదుట పబ్లికుగా వేలం వేయబడును. పాటదారు దేవస్థానం ఆఫీసు నోటీసుబోర్డులో తెలియచేయబడిన నిబంధనలకు లోబడి పాటలు పాడవలెను.

కొప్పు కత్తిరింపులకు నెలవారీ రు 50-0-0 లున్నూ, మిగతా అయిటములకు పాట 1 కి రు 10-0-0 లు పెట్టుకున్నూ పాటకు ముందుగా దేవస్థానం ఆఫీసులో పాటదార్లు ధరావతు సొమ్ము చెల్లించవలెను. ఎవరైనా పాటలు రద్దు చేసినచో మొదటి పాటదారుకి తోడు యెడల పదరు పాటలు తిరిగి వేయుటకు దేవస్థానం ఖర్చుబడ్డదానికి అధికారం వుంచుకొనబడినది.

దేవస్థానం ఆఫీసు, ద్వారకా తిరుమల. } శ్రీ రాజా సూరానేని పార్థసారథిరావు బహదూర్ జమీందార్ గారు ట్రస్టీ.
12-11-1942. } ప్రజలందరి క్షేమకర్తలు.

లంక లక్ష్మణస్వామి బి. ఏ. మేనేజరు, కొటి. దేవస్థానం.



సర్ సప్రూ సూచనలు

(1 వ పేజ తరువాయి)

పూర్తిగా భారతీయుల పరం చేసినప్పటికి ఇండియా కార్యదర్శి అధికారం ఇప్పటి లాగే యథాప్రకారంగా వుండేట్టయితే ప్రయోజనంలేదు.

ఇండియా కార్యదర్శికి ఉద్వాసన

భారతీయ సమస్యా పరిష్కారానికి మొట్టమొదట జరగవలసినపని ఇండియా కార్యదర్శికి ఉద్వాసన చెప్పించటం. ఇండియా కార్యాలయం రద్దుచేయబడినదని రేపటి ఉదయం పత్రికలలో చదివినట్టయితే నాకంటినించి ఒక్క నీటిబొట్టుపడనారాలదు. ఇండియా కార్యదర్శి వుండనే కూడదు. చాలా కాలంగానే నీ అభిప్రాయం కలిగివున్నాను. ఎమెరీగారు ఈ పదవిలోకి అడుగుపెట్టింది మొదలు నాకీ అభిప్రాయం మరింత బలపడ్డది. భారత రాజ్యాంగ సామ్యవాదానికి, అభివృద్ధికి ఇంత కంటే భంగకరమైనవిషయం మరొకటి లేదు. కార్యనిర్వాహకవర్గసభ్యులందరూ సమష్టి బాధ్యతతో పనిచేయవలెను. అనగా సభ్యులు అధికారం వహించటానికి ముందు వీరిలోవీరికి రాజకీయసమాధానం కుదరవలసి వుంటుంది."

ప్రభుత్వాన్ని బాధ్యతాయుతంగచేయడం

కార్యనిర్వాహకవర్గాన్ని బాధ్యతాయుతంగా చేయకుండా, ఆవర్గానికి సంపూర్ణమైన అధికారాలివ్వటం నిరంకుశప్రభుత్వం కిందకి రాదా అన్న వాదనకు సర్ సప్రూ గారిట్లా సమాధానం చెప్పారు. "నియోజక విధానాన్ని మార్చటంచేతగాని, శాసనసభా స్వరూపాన్ని మార్చటంచేతగాని కార్యనిర్వాహకవర్గాన్ని శాసనసభకు బాధ్యతగలదానినిగ చేయటానికి సాధ్యమైన పక్షాన అంతకంటె ఉత్తమమైనది లేనేలేదు. ఐతే, కార్యనిర్వాహక వర్గంయొక్క స్వరూపాన్ని మార్చటం ఆచరణలో కష్టంగా తోచినట్టయితే, యుద్ధం ముగిసేంతటివరకూ కార్యనిర్వాహకవర్గం సార్వభౌమునికి బాధ్యత వహించి వుండే పద్ధతిని రెండవపక్షంగా నే నంగీకరిస్తాను. ఐతే, సార్వభౌమునికి బాధ్యత వహించి వుండటం అనే పద్ధతిని అమలు జరపటం ఎలాగా? ఇండియా కార్యదర్శి పదవిని రద్దు చేయటం; యుద్ధ పరిపాలనకు రాజప్రతినిధికి బ్రిటిషు మంత్రివర్గంలో శాశ్వతమైన స్థానం కల్పించి, కామన్స సభలోనూ, ప్రభువుల సభలోనూ వారికి ప్రతినిధులనేర్పాటుచేసి, రాజప్రతినిధి అంతస్తును బ్రిటిషు ప్రభుత్వామాత్య పదవికి హెచ్చించటం. ఇండియాకార్యదర్శిద్వారా ఈబాధ్యతను నిర్వహింప చేయడమనేది నాకాంతమాత్రం యిష్టంలేదు. రాజప్రతినిధికే నేరుగా మంత్రివర్గంతో వ్యవహరిస్తాను. కామన్సులోను, ప్రభువుల సభలోనూ సహాయ కార్యదర్శులు రాజప్రతినిధి అభిప్రాయాలను ప్రకటిస్తారు.

రాజాజిప్రయత్నాలు

శ్రీ రాజగోపాలాచారిగారు పోయే పద్ధతిగా జాతీయ ప్రభుత్వ నిర్మాణం సాధ్యం కానియడల, భారతమంత్రివర్గం రాజప్రతినిధికి బాధ్యత వహించి వుండేట్లూ మధ్య ఇండియా కార్యదర్శి యొక్క జోక్యమేమీ లేకుండా రాజప్రతినిధే పార్లమెంటుకు బాధ్యుడగ వుండేట్లూ, ఈ పద్ధతికి నేను వొప్పుకుంటాను."

రాజప్రతినిధియేమన్నారు

ప్రధానిగ యుండకూడదు

"రాజప్రతినిధి ఇక్కడ తనకు తానే స్వయం ప్రధాన మంత్రిగా వుండటం మీకిష్టమేనా?" అని ప్రశ్నించగా, "నాకిష్టంలేదు. రాజప్రతినిధి మరొకరి నెవ్వరినైనా ప్రధాన మంత్రిగా నియమించి, మంత్రులనెన్నుకొనే అధికారం అతనికి యివ్వవలెను" అనిసప్రూ గారు సమాధానం చెప్పారు. "ప్రభుత్వ" ఉద్యోగస్థుల విషయమై వారి హక్కులు వగైరా భారత ప్రభుత్వ చట్టంలో నిర్వచింపబడ్డవున్నవి. వాటిని మార్చవలసిన అవసరం లేదు. అవసరమైనట్లయితే, మంత్రులు చటానికి విరుద్ధంగా ప్రవర్తించిన సందర్భంలో సివిలుసర్వీసు వుద్యోగస్థులలో నెవరైనా రాజప్రతినిధికి విజ్ఞప్తి చేసుకునే అధికారం వుంచవచ్చు. అదేగా రాజప్రతినిధికేగాని ఇండియా కార్యదర్శికి విజ్ఞప్తి చేసుకోటం మాత్రం కాదు.

శాంతి సమావేశంలో

ప్రజాప్రతినిధులు పాల్గొనవలెను

భారత ప్రభుత్వంయొక్క కార్యనిర్వాహకవర్గానికి జాతీయప్రభుత్వంతో సమానమైన ప్రతిపత్తి వుండవలెనని నేను ఇంతగా పోరటానికి కారణమేమిటంటే, తరువాత జరగబోయే శాంతిసమావేశానికి నేను పూపించే భారతప్రభుత్వంవారు నియమించిన ప్రతినిధులు హాజరుకావలెనుగాని, ఇండియా కార్యదర్శిచేత నిర్ణయింపబడినట్టిగాని, లేక వారిచేతులలో కీలుబొమ్మలుగా వుండునట్టిగాని ప్రతినిధులు ఆసభకు హాజరుకారాదు."

స్థానాలవిషయమై తగాదా ముఖ్యంకాదు

"ఒకపక్షానికి ఐదు స్థానాలు లభించినవా, ఆరు స్థానాలు లభించినవా అన్న ప్రశ్న నాకంత ముఖ్యంకానేకాదు. మైనారిటీ సంఘాలతో తాత్కాలికమైన పరిష్కారానికి రావటం మన ముఖ్యకర్తవ్యం. మెజారిటీ, మైనారిటీ సంఘాలమధ్య ఇలాంటి అవిశ్వాసాన్ని ఒక్కవారం ఎక్కువ సాగనివ్వటంకూడా తెలివిమాలినపనే. ప్రమాదకరంకూడాను. "రాజగోపాలాచారి గారు తమస్కీములో సూచించిన దామాషాకు నేను కట్టుబడటంలేదు. కాని, ఆ సూచనలను ఆచార్యులుగారు ఏ సదుద్దేశంతో చేస్తున్నారో దానిని మాత్రం నేను సమర్థిస్తున్నాను"

రాజకీయ సమస్యలు

రాజకీయసాధనాలతో పరిష్కరించాలి రేపటిపరిస్థితిని గురించి సర్ తేజ్ బహదూర్ గారు ఇలా కొప్పారు. "మే, ఆగస్టు నెలలమధ్య వ్యవహారాలు చాలా విషమస్థితికి వచ్చినప్పుడు భారతప్రభుత్వంవారు గాని, ఇండియాకార్యదర్శిగాని ఏదీ చర్యపుచ్చుకోకుండా, పలకకుండా ఎందుకు కూర్చున్నారా అని నేను అనేకసార్లు ఆశ్చర్యపడ్డాను. రాజకీయ సమస్యలకు రాజకీయ పరిష్కారాలే కావాలిగాని, కేవలం పరిపాలనకు సంబంధించిన మార్పులు అంతగా పనిచేయవు. ఐతే, ఇండియా కార్యదర్శిగాని, గవర్నరుప్రభుత్వాలగాని, భారతి ప్రభుత్వంగాని ఎంతసేపటికీ కాగ్రెస్సు, ఆర్డరులను గురించిమాత్రమే యోచించటానికి అలవాటుపడ్డవారు.

దేశంలో అల్లరులు

"దేశంలో చెలరేగుతూవుండే అల్లరులు, విధ్వంసక చర్యలు అంతమొందటం చాలా అవసరం. బాంబు ప్రయోగాలకు తిరిగి తలయెత్తినవి. అందుచేత దేశస్థితి చాలా ప్రమాదకరమై పోయింది. పది సంవత్సరాలుగ మాటువేసి, నిద్రావస్థలోవున్న శక్తులు తిరిగి తలయెత్తి, విజృంభిస్తున్నవి. అల్లరులుగాని, విధ్వంసక చర్యలుగాని మనకేపాటిలాభాన్ని చేకూర్చలేవు. ఐనా, ఈ చిత్తరువుకు రెండోవైపు లేకపోలేదు రెండువారాలక్రింద జరిగినవిధంగా యమానవర్షీటీలవంటి విద్యాసంస్థలు అల్లరులకు ఆటపట్టులు కావటం కడుశోచనీయమైన విషయం. విద్యార్థులలో శిక్షణ, కట్టుబాటులను పోషించటం చాలా అవసరమని నా వుద్దేశం. ఒక్కొక్కప్పుడు ఆకట్టుబాటు సడలనిచ్చి వుంచటం విచారకరమైన సంగతి. ఐతే, విద్యార్థులలో శిక్షణ, కట్టుబాటులను పోషించటంవేరు, విద్యార్థులను రాటుతేలిన నేరస్థులనుగా చూడటంవేరు, తరుణ వయస్సులో వారి మనస్సుల ఇంతవరకు దేలునట్లు చేయటం మంచిదికాదు. విద్యార్థులలో నెవరేని, విధ్వంసక చర్యలకు గురయిన, విద్యార్థి ఐనంతమాత్రాన అతనియెడ దాక్షిణ్యం చూపనక్కరలేదు.

సామదాయక జరిమానాలు

ఏ సిద్ధాంతాన్నయినుసరించి హిందువుల వద్ద సామదాయక జుల్మానాలు వసూలు చేయబడుతున్నవో నే నూహించలేకున్నాను. ఇటీవల నేనొక ఆంగ్ల మిత్రునితో మాట్లాడుతూ ఇట్లన్నాను. "హిందువులలో మీకు మిత్రులెవరో శత్రులెవరో నిర్ణయించుకో లేనంతగా, హిందువులందరి యెడల మీకు అవిశ్వాసం ఏర్పడినట్టయితే రాజకీయాధికారం యావత్తూ జిన్నాగారి చేతులలో పెట్టరాదా?"

"ఇది యుద్ధ సమయం కాని పక్షంలో, 'తిరుగుబాటు' అని పిలువబడుతున్న ప్రస్తుత దేశస్థితి ఎందుచేత, ఏ విధంగా బయలుదేరిందో, దీనిని అణచటానికి ఏ పద్ధతులు అవలంబించబడుతున్నవో యావద్విషయాలను విచారించేందుకు మన మొక విచారణ సంఘాన్ని కోరివుండవచ్చు.

విభేదాలు పెరిగినవి

లిన్‌లిత్‌గో ప్రభువుగారి దేశానికివచ్చినప్పటి కంటె, వారి పరిపాలనలో ఏడేండ్లు జరిగిన తరువాత, నేడు దేశంలో విభేదాలు మరింత అధికమైనవి. ఈ మాట చెప్పవలసి వచ్చినందుకు నేను విచారిస్తున్నాను."

కరాచిలో అఖిలపక్ష సమావేశ ప్రయత్నము

కరాచీ, నవంబరు 21:—

కరాచిలో అఖిలపక్ష సమావేశాన్ని జరపవలసినదిగా సర్ తేజ్‌బహదూరు సప్రూగారిని కోరటానికి ఇచ్చట ప్రయత్నాలు జరుగుచున్నట్లు తెలుస్తున్నది.

ముఖర్జీ రాజీనామా
ఆర్థికశాఖను ప్రధాని పరిపాలించును

కలకత్తా, నవంబరు 20:—

బెంగాలు మంత్రివర్గమున ఆర్థికసభ్యుడుగ వున్న డాక్టరు శ్యామప్రసాదముఖర్జీ గారు రాజీనామాను గవర్నరుగారు అంగీకరించుచు ప్రధానమంత్రి ఫజులుల్ హక్‌గారిని ఆర్థికసభ్యునిగ నియమించినట్లు నేటివరకు గజెటు ప్రత్యేకప్రకటన గావింపబడినది.

చిత్తూరు జిల్లాలోని దెబ్బలశిక్ష అమలు

భీమవరం అల్లరులకేసు విచారణ

(మా విలేఖరుల వద్దనుండి)

చిత్తూరు, నవంబరు 21:—

చిత్తూరుజిల్లా పలమనేరు తాలూకా కృష్ణరుగ్రామములోని ఇద్దరు బాలురపై చిత్తూరు డిప్యూటీ మాజిస్ట్రీటుగారిచే నొక వారము క్రిందట విధింపబడిన గ, రు కొరడా దెబ్బల శిక్ష ఈ దినము చిత్తూరు సబ్ జైలులో జరుపబడినది.

పలమనేరి కాంగ్రెసు ప్రచారకుని విడుదల

చిత్తూరు డిప్యూటీ మాజిస్ట్రీటుగారిచే 3 నెలలు శిక్ష విధింపబడిన పలమనేరి కాంగ్రెసు ప్రచారకులలో నొకరగు శ్రీ కృష్ణమూర్తి, అను యువకుడు బళ్లారి జైలులో శిక్ష ననుభవించి విడుదల కాబడి నిన్నటి దినము చిత్తూరుకు వచ్చెను.

అప్పీలులో ముద్దాయిల విడుదల

కర్నూలు, నవంబరు 20:—

"ప్రానిక్యూషనుకొలో ముఖ్యమైన లోటు యేమనగా ముద్దాయిలందరు యిటువంటి కార్యములలో యేకీభావముండుటకు వీలు లేదు." అని తెలుపుచు కర్నూలు జిల్లా సెషన్సుజడ్జియగు శ్రీ ఆర్. శివరామకృష్ణన్ ఐ. సి. యస్. గారు మార్కాపురం సబ్ డివిజనల్ మేజస్ట్రేటుగారిచే దేశరక్షణ నిబంధనలు 35 (4) క్రింద శిక్షింపబడిన శ్రీ చి. సుబ్బయ్యగుప్త అను సత్యాగ్రహి (ఒకటో ముద్దాయి) గుంటూరు ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో సీనియరు యింటరు మీడియేటు విద్యార్థి బొంతల, సత్యనారాయణ (2 వ ముద్దాయి) ఆర్యవైశ్యసంఘ గృహస్థుడు కె. వి. సుబ్బయ్య (3 ముద్దాయి) సివిల్ గార్డు, బి. సత్యనారాయణ (4 వ ముద్దాయి)యం. పోతులూరు (5 ముద్దాయి) కంభం హైస్కూలు విద్యార్థులగు కే. నందయ్య (8 వ ముద్దాయి) పి. బసిరెడ్డి (9 వ ముద్దాయి) గార్లను వదలివేసిరి.

పై ముద్దాయిలలో ఒకటి రెండుముద్దాయిలకు రెండు సంవత్సరముల కఠిన శిక్ష రూ 200/-జుల్మానా అది చెల్లించనిచో మరి ఆరు నెలలు, మూడు, నాలుగు, విదు, యెనిమిది, తొమ్మిదో ముద్దాయిలకు ఒక సంవత్సరం కఠినశిక్ష విధింపబడెను. యీ కేసుకు సంబంధించిన శ్రీ జి. సత్యం (6 వ ముద్దాయి) మరియు కే. సుబ్బయ్య (7 వ ముద్దాయి)అను యిరువురు సత్యాగ్రహులకు రెండు సంవత్సరముల కఠినశిక్ష రూ200/- జుల్మానా అది చెల్లించనిచో మరి ఆరు నెలలును, యం. చెన్నకేశవులు (10 వ ముద్దాయి) డి. నస్సిసాహెబు (11 వ ముద్దాయి) మరియు కే ఓబులరెడ్డి (12 వ ముద్దాయి) గార్లు చెరి ఒక సంవత్సరం కఠినశిక్ష విధింపబడియున్నవారు అపీలు చేసుకోలేదు.

వరంగల్‌లో అరెస్టు

హైదరాబాదు, నవంబరు 19:—

17 వ నవంబరు ఉదయం 8 గంటలకు వరంగల్ మార్కెటులోందు శ్రీ దుగ్గిశెట్టి వెంకటయ్యగారు ఆక్షేపణీయమగు నుపన్యాస మిచ్చినందులకు పోలీసు పటేల్ స్పెక్టరు అతనిని అరెస్టుచేసెను. నిన్న రిమాండులో నుంచిరి.

కదిరిలో అరెస్టు

కడప, నవంబరు 21:—

పులివందుల తాలూకా వేములగ్రామ వాస్తవ్యులైన శ్రీ యస్. సుబ్బరాయశ్రేష్ఠి గారిపై కొంతకాలముగా ఇండియారక్షణ చట్టముక్రింద వారంటుండెను. వీరిని పోలీసువారు కదిరిలో అరెస్టుచేసి జమ్మలమడుగు సబ్ డివిజనల్ మేజస్ట్రేటుగారి ఎదుట హాజరుపెట్టగా వారు శ్రీ శ్రేష్ఠిగారికి రిమాండ్ యొసగినటుల తెలియుచున్నది.

బందరులో శిక్షలు

బందరు, నవంబరు 21:—

కంభంపాటి రాధాకృష్ణమూర్తి, తలగడదీవి సత్యనారాయణ, ఐనంపూడి శ్రీనివాసులు, గురజ వీరాస్వామిగారలు, జిల్లా అధికారులకు ఆక్షేపణీయమగు లేఖలను వ్రాసినందుకుగాను ఇండియా డిఫెన్సు కింద రెండు కేసులు విడివిడిగా దాఖలు చేయబడిన వి. బందరు సబ్ డివిజను మేజస్ట్రేటుగారు యీ కేసులను విచారించి ఇం. డి. రూలు 38 (5) కింద చార్జి చేసి ముద్దాయిలు ఆ లేఖలపై గల చేవ్రాలు తమవిదనిని అంగీకరించిన పిదప ఒక్క వీరాస్వామికితప్ప మిగిలినవారికి ఒక్కొక్కరికి ఒకకేసులో ఆరుమాసములు కఠినశిక్షను, 15 రూపాయల జరిమానాను అది చెల్లించకున్న ఒకమాసం కఠినశిక్షను రెండోకేసులో ఆరుమాసములు కఠినశిక్షను విధించుచు రెండుశిక్షలు ఒకేసారి అనుభవించునట్లు తీర్పుచెప్పిరి.

వీరాస్వామి అనే ఆయనకు కోర్టువారు లేచేంతవరకు శిక్షవిధించిరి.

మునిసిపలు ఉపాధ్యాయుల బర్తరఫు

సూరతులో బాంబుప్రేలుడు

(అసోసియేటెడ్ ప్రెస్)

అహమ్మదాబాదు, నవంబరు 21:—

అహమ్మదాబాదు మునిసిపలు పాఠశాలల బోర్డును రద్దుచేసి ప్రభుత్వంవారు క్రొత్తగ నియమించిన అధికారవర్గంవారు 203 ఆక్టింగు ఉపాధ్యాయులకు పనులు తీసివేసి బదికి రానటువంటి 150 మందిని సంజాయిషీ అడిగిరి.

బాంబుప్రేలుడు

సూరతు, నవంబరు 21:—

బొంబాయినుండి నేడుదయంవచ్చిన ఒక ప్రయాణికుడు అరెస్టు చేయబడెను. అతని పెట్టెలో కాంగ్రెసు కరపత్రములు దొరికినవి. రువాలపెక్రయందు నిన్న ఒక బాలుడు రోడుప్రక్కను చేతినుడ్డను చుట్టియున్న మాటతీసి విప్పగ అదిపేలి మెంగుచేయి కాలినది.

వైద్యశాలయందున్న ఖైది తప్పించుకొనిపోవుట

బొంబాయి, నవంబరు 21:—

నగరంలో యిటీవల వివిధచోట్ల జరిగిన అరాచకముల సందర్భము ఒక కంపెనీలో పనిలోనున్న జె. ఆల్వరీసు, అతని భార్య, బి. రాజేంద్రపాయి అను యింకో గుమస్తాను పోలీసువారు అరెస్టుచేసిరి. వారియిండ్లలో అక్రమకరపత్రములు దొరికినవి. ఆల్వరీసు భార్య జబ్బుగా నుందని చెప్పి, స్త్రీలఆస్పత్రిలో చేర్చగ అటనుండి తప్పించుకు పారిపోయిరి.

స్టాకు ఎక్సుఛేంజివద్ద పికెటింగు

బొంబాయి స్టాకు ఎక్సుఛేంజి పికెటింగు చేసినందుకు నేడు ఆగ్గురు అరెస్టుచేయబడిరి.

రివాల్వర్ల దొంగవ్యాపారము

కలకత్తా, నవంబరు 21:—

రివాల్వరులు, మందుగుండ్లు దొంగవ్యాపారము చేసిన సందర్భమున యిద్దరిని పోలీసువారు నిర్బంధమునకు దుంచిరి.

కొల్హాపూరులో ప్రజాపరిషత్తు ప్రచారకులు 3 గురు దేశరక్షణనిబంధనలప్రకారం 6 నెలలు శిక్ష రూ 200 జరిమానా విధించబడిరి. మరి 3 గురు చెరి రూ 75 జరిమానా విధించబడిరి.

భీమవరం అల్లరులకేసుల విచారణ

భీమవరం, నవంబరు 20:—

ఆర్డినెన్సులక్రింద నియమింపబడిన, స్పెషల్ మేజస్ట్రేటుగారైన శ్రీ ఐ. వి. శేషగిరిరావు నాయుడుగారు, భీమవరంకేసులు వాల్దింటిలోనూ, హైస్కూలుకేసు విచారణ నిన్న ప్రారంభించారు.

ఈకేసులో, శ్రీ నడింపల్లి వెంకట్రాజు, తటవర్తి వెంకటసుబ్బారావు, మంతెన రామరాజు, దండు సుబ్బరాజు, అను నల్గురిపైనను, కేసుపెట్టబడినది ప్రానిక్యూషను తరపున హైస్కూలు హెడ్ మాష్టరుగారైన శ్రీ యం. సామియేల్ గారు యితరులు మొత్తము అయిదుగురు సాక్షులు విచారణ కాబడిరి.

ముద్దాయి లందరిపైనను స్పెషల్ మేజస్ట్రేటు గారు, ఇం. పీ. కో. 147, 448, 426, సి 7-1 ఎ లతో 149 సెక్షనున్నూ, ఆర్డినెన్సు 3 ఆఫ్ 42 యొక్క 7 వ సెక్షను క్రిందనూ నేరము మోపి, చదివివినిపించగా ముద్దాయిలు నిర్దోషులమని తెల్పుకొనిరి.

అందుపైన సాక్షులను తిరిగి క్రాసు పరీక్ష గావించుకొనుటకు అనుమతి యివ్వగా క్రాసులో హెడ్ మాష్టరు శ్రీ సామియేల్ గారు స్కూలువద్దకువచ్చిన జనము యెవరన్నూ వారిని బలవంతపెట్టుటగాని, బెదరించుటగాని, జరిగించలేదనిన్నీ, చాలమర్యాదగా స్కూలు కట్టివేయవలసినదిగా తమ్ము కోరినారనిన్నీ, తమ వద్దకువచ్చిన జనములో చాలమంది వెంటనే తిరిగి వెళ్లిపోయినారనిన్నీ చెప్పినారు.

ముద్దాయిలయొక్క ఉత్తరపాత్రుల విచారణ నిమిత్తమై కేసును 25 తేదీకి వాయిదా వేసినారు.

ఫిర్యాది తరఫున, ఏలూరు పబ్లిక్ ప్రాసిక్యూటరుగారైన శ్రీ ఆర్. వి. రామారావు గారున్నూ, స్పెషల్ డ్యూటి ఇన్ స్పెక్టరు శ్రీ మస్తాన్ సాహెబుగారున్నూ, ముద్దాయిల తరఫున శ్రీ గంధం వెంకయ్యనాయుడు, శ్రీ పండ్రంగి రాజేశ్వరరావుగార్లున్నూ హాజరైనారు.

ఆకివీటిలో ఆగస్టు 17 తేది జరిగిన అల్లరుల కేసులు యీనెల 24 తేదికి వాయిదా వేసినారు.

పేరాలయుపకు నిషేధ అరెస్టు

చీరాల, నవంబరు 20.—

వామావూరి వుత్తరాలపెట్టెలో నిప్పువేసిన నేరమునకై అనమానముమీద పోలీసువారు పేరాలవాస్తవ్యుడు జి. శేషయ్యగారిని నిన్న అరెస్టుచేసి రిమాండుకై ఒంగోలు జాయింటుమేజస్ట్రేటుగారిపద్ద హాజరుపెట్టుబడు ఈరోజు ఒంగోలుకుపంపిరి. ఈనిష్టయంలో పందిళ్లపల్లిగ్రామస్థుని ఒకనిన్నై పోలీసువారు వెదుకుచున్నారు.

సంజీవినీ రసాయనం

సీసా 1-కి రు. 1-8-0

శుక్లనష్టము, నరముల బలహీనత మొదలగు వ్యాధులు తగ్గించి మిక్కిలి బలము చేయును.

శ్రీ సంజీవినీ ఆయుర్వేద ఫార్మసీ (రిజిష్టర్డు)

హెడ్డాఫీసు: భీమవరం, వ॥ గో॥ జిల్లా.

శాస్త్రీయముయిన ఆయుర్వేద మందులు

సరసమైన ధరలకు లభించే ఫార్మసీ యిది ఒక్కటే. చెట్లాగు వుచితం.

"వివేకవతియగు బాలికకు (నవీన) మార్గదర్శిని....."



రికార్డు మినియేచర్ రిస్టువాచి

"రికార్డు" దృఢముగా నిర్మింపబడినది. అందమైన డిజైనుగలది. ప్రయోజనము అందనుబోరు ఏకేకవతియగు ప్రతిబాలికకు యిది మిక్కిలి తృప్తికరముగా నుండును. డిజైనులోను, కాలము సూచించుటలోను, ఆకారములోను, మనుగడలోను యిది సహేనయంత్రకారుల శిల్పనైపుణ్యమునకు తార్కాణముగా నుండును.

ప్రశస్తమైన కీలెస్ లివర్ మూవుమెంటు, నాన్‌మాగ్నటిక్ ఎస్కేప్‌మెంటు, కాంపెన్‌సేటింగ్ నివర్కాన్సు హెయిర్‌స్ప్రింగ్, 15 సిసలైన రూబీజాయల్సు, అందమైన కేసులు, యెన్నో మంచి ఆకారములలో దొరకును. 3 సం॥ గ్యారంటీ. రోల్డుగోల్డు రూ. 65/- పురుషులకు రూ. 80/- ప్యాకింగ్, పోస్టేజి అధికం.

KHADER & YOUSUF BROS.,
GOVERNMENT CONTRACTORS
58/59, ARATTAN BAZAAR ROAD, MADRAS.



నాసిక్‌లో గోదావరి నది.

ప్రతిదినము వందలకొలది యాత్రికులు తమ పాపవిమోచనకొరకు నాసిక్ పోయి పవిత్ర గోదావరిలో స్నానము చేయుదురు.

భారతదేశము నంతటను వేలకొలది ప్రజలు తమ దేహముమీది మైలను తీయుటకు ప్రతిదినము హమామ్ సబ్బును ఉపయోగింతురు.

దీనిలో క్రొవ్వు ఏవగ్రహము లేదు.

టాన్సుకో సేల్సు డిపార్టుమెంటు మద్రాసువికింద్రాబాదు.



హమామ్

మీ స్నానమునకు యోగ్యమైన గొప్ప సబ్బు

ఈ వారపు శుభాశుభాలు

దైవజ్ఞులు రావినూతల ఆంజనేయులుగారు

నవంబరు 23 వ తేదీ మొ॥ 29 వ తేదీ వరకు వారఫలితాలు

[లగ్నఫలములకు జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించవది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారవనుటగాన ప్రమాణములగ్రహించరాగు.]

గ్రహస్థితి

మార్పుండు, శుక్రుండు, బుధుండు (వృశ్చికం) చంద్రుండు (వృషభ మిథున కటకములు) కుజుండు(తుల) శని (వృషభం) సూర్యుడు (కటకం) 27 నుండి, చంద్ర సమాంశ. 23 శని, చంద్ర సమాంశ.

ధరణి

పట్టు, ఉన్ని, ప్రత్తి

పట్టు, ఉన్ని నిలచియుండును. ప్రత్తి 23, 24 తప్ప ఇతరతేదీలలో కొంత ప్రోత్సాహకరం.

బంగారు - వెండి

బంగారు చలామణి కొంతతగ్గును. వెండి 23, 24 కాని 27, 28 అమ్ముట లాభకరము. 100 తులకు 23, 24 తేదీల కన్న వారాంతంలో చలామణి రు 1-8-0 లకు పైగా యుండును.

వాటాలు

చలామణి కొద్దివారలతో నిలచియుండును.

ధాన్యములు-ఆహారవస్తువులు

పొల్లుధాన్యములు 23, 24 కొంచెము తగ్గి మరల క్రమిణా హెచ్చును. నూనె దినుసులు కొద్దివారలతో నిలచియుండును. తప్పధాన్యములు కొంచెము తగ్గును.

లగ్నఫలములు

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో తాత్కాలికంగా 23, 24 తేదుల్లో యత్నకార్యాల్లో కాలవిలంబం, ఆటంకం ఏర్పడినా వారాంతంలో పుంజుకునే ముఖ్యకార్యక్రమాన్ని ముగించగలుగుతారు. పైతేదీల్లో డబ్బుపరిస్కారాల్లో అభిప్రాయభేదాలు ఏర్పడడానికి, అనవసరఖర్చులకూ, స్వల్ప అనారోగ్యానికీ వీలున్నది. 27 నుండి లగ్న, లగ్నాధిపతి కేంద్రంలో గురు చంద్రసంబంధం మీ పురోభివృద్ధిని సూచిస్తుంది. అవకాశాన్ని వినియోగించుకోండి.

వృషభం . . .

[కృత్తిక 2, 3, 4 పాదాలు; రోహిణి, మృగశిర 1, 2 పాదాలు]

ఈ వారంలో 25,26 లలో తప్ప మీస్థితి అన్నిరంగాల్లోకూడా ప్రోత్సాహకరంగానే యుంటుంది. చిన్నప్రయాణానికి, బంధుమిత్రులతో సరదాగా గడపడానికి 23,24 ల్లో వీలుకలుగుతుంది. మొత్తంమీద పైఅధికారులతో అభిప్రాయభేదాలు సర్దుబాటు అవుతవి. ముఖ్యపరిస్కారాల్లో రాజీ ఏర్పడుతుంది. వృత్తివ్యాపారాల్లో లాభం కలుగుతుంది. నూతనయత్నం పరిస్కారం 27,28 లాభకరం.

మిథునం

(మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

లగ్నం గురుశనుల మధ్యచేరినా ప్రస్తుతం ఇరువురూ వక్రంలో యుండడంవల్ల మీకు కొంతమేలేఐంది. అప్పుమాన్ని గురుకుజులు చూడడంవల్ల చెప్పదగినమార్పు కాన్పించకపోయినా ఆరోగ్యాన్ని గమనించండి. గురుచంద్రసంబంధం ఫలంలో 27 నుండి తాత్కాలికశ్రమకు, సందేహాలకు గురిచేసినా వెనుక క్రమిణా ఆర్థికవృద్ధిని కలిగిస్తుంది. ప్రయాణం 25, 26 ల్లో తప్పచేయవద్దు.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో 25, 26 లలో తప్ప ముఖ్యంగా లన్నిట్లోకూడా మీదే పైచేయి అవుతుంది. వృత్తివ్యాపారాల్లో మీ లక్ష్యం నెరవేరుతుంది. సమాజంలో మీసలహా అందరికీ నచ్చుతుంది. ప్రయాణంవల్ల లాభం. ఉద్యోగంలో గౌరవం హెచ్చేసూచనలున్నవి. 25, 26 ల్లో శుభవార్త భోజనసౌఖ్యం యుండును. కుటుంబపరిస్కారంవల్ల. 27,28 సంతోషం కలవాత్త యత్నలాభం.

సింహం

(మఘ పుబ్బ ఉత్తర 1 పాదం)

ఈవారంలో మీశ్రేయోభిలాషుల సలహానుసరించి ముందు జాగ్రత్తలు చక్కగా వినియోగించి ముందుకు వెళ్లడంవల్ల మీకు మంచిపని లాభం మీరు ఊహించనలేని సూచనలు న్నై. అవకాశాన్ని వదలకండి. సోదరులతో అభిప్రాయభేదాన్ని, భాగస్థులు అడ్డుపడుటను లక్ష్యంచేయవద్దు. ప్రయాణం సా॥ 24 శ్రేష్ఠం, 26 యత్నలాభం. 28 శ్రేష్ఠం సరదా.

కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో ద్వితీయంలో (ఒంటరిగా) కుజుడు కొంత సత్ఫాలకే, నాగ్యానానికి రంధ్రస్థానంలోకూడా అవకాశం కల్పించినా కవత్తి వ్యాపారాలు ఉత్సాహంతోనే జరుపగలరు. సరాదా ప్రయాణం లాభకరంకాదు. జనవరిన్న సహాయం 26 తర్వాతికాని లభించదు. నూతనయత్నం ముఖ్యస్థానాల పరిస్కారం 27 నుండే చేయండి, లాభించి తీరుతుంది. స్పెక్యులేషన్ వద్దు.

తుల

(చిత్త 3, 4 పాదాలు; స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారంలో లగ్నంలో శుభగ్రహబలం తగ్గడంవల్ల మీకుగాని మీగృహిణికి గాని యిరువురికిగాని కొంత ఆరోగ్యం తగ్గడానికి వీలుంది. ద్వితీయంలో లగ్న, భాగ్య, లాభాధిపుల కలయిక, రాజ్యంలో గురువు 27 నుండి వృత్తివ్యాపారాల్లో, ఆర్థికస్థితిలో ముందు నుండు యెంతో ప్రోత్సాహం కలిగిస్తుంది. పూనికతో యత్నకార్యాలు సాధించండి. ప్రయాణం లాభించును. స్పెక్యులేషన్ లాభకరం.

వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో లగ్నాధిపతి వ్యయంలో శుభసంబంధం, వీక్షణంలేక యుండడంచాతలగ్నానికి గురుదృష్టి బలంవల్ల పరిస్థితు కొంతవరకు చక్కబడినా క్రొత్తనిక్కు సమస్యలు ఏర్పడే సూచన లున్నవి. వృత్తివ్యాపారాలు ఉత్సాహంతోనే జరుపకలుగుతారు. ఆరోగ్యం పుష్టికరంగా యుండును. ప్రయాణం 24 తర్వాత సాగదు. స్పెక్యులేషన్ లాభకరం. 26, 27 జలుబు తుమ్ములు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం))

ఈ వారంలో మీభాగ్య, రాజ్య, లాభాధిపతులు వ్యయంలో చేరినా మీ లగ్నాధిపతి శుభవీక్షణంవల్ల పరిస్థితులు అనుకూలంగానే యుండే సూచన లున్నవి. అవసర సందేహాలకూ ఆటంకాలకూ లక్ష్యం చేయకండి. చాలకాలంగా కాకనిలచిన వ్యవహారపరిస్కారాలకు ఈ వారంలో వీలుకలుగుతుంది. ఆర్థికవృద్ధి కలుగుతుంది. ఇంటికి చుట్టాలు వస్తారు. ప్రయాణం 26 తర్వాత సాగదు.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 శ్రవణం ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈ వారంలో మీ గ్రహబలం మిగుల ప్రోత్సాహకరం. ఆరోగ్య, ఆర్థిక స్థితులు ఉత్తమంగా యుంటవి. కుటుంబ వృత్తి వ్యాపారాలను ఉత్సాహంతో జరుపకలుగుతారు. పైవారితో అభిప్రాయభేదాలు సర్దుబాటుకూ, క్రిందివారితో అభిమానం కలుగడానికీ వీలుంది. ప్రయాణం 26తర్వాత లాభకరం. ముఖ్యవ్యవహార పరిస్కారం, నూతనయత్నం 27, 28 ల్లో చేయండి.

కుంభం

(ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈవారంలో రాజ్యంలో గ్రహబలం మీ కుటుంబ, వృత్తివ్యాపారాల్లో ప్రోత్సాహంకలిగించితీరుతుంది. మీరు యథార్థం చెప్పినా ప్రతికక్షులు నమ్మరు. పైపుట్యంలో వారిని లోబరుచుకోకలుగుతారు. ప్రయాణయత్నం ఆపుచేయవలసియుంటుంది. ఖర్చు హెచ్చుదనంవల్ల విచారానికి లోనవుతారు. 24 శ్రేష్ఠ, 26 అనారోగ్యం, 28 ఉత్సాహం.

మీనం

(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈవారంలో ధనాధిపతి ధనాన్ని కూడబెట్టాలన్న అత్యాశంలో శుభసంబంధం తొలగడంవల్ల కొంతకుకొంత డబ్బు సర్దుబాటు కష్టం అనిపిస్తుంది. కూడని వ్యవహారాలు చేయాలనుకుంటారు. రాజీ వ్యవహారం చెడుతుంది. ప్రయాణం చేయకుంటే మేలు. స్పెక్యులేషన్ కొంతలాభిస్తుంది. 24 యత్నలాభం. 26 శ్రేష్ఠ. 28 బిడ్డలవల్ల సంతోషం.

యుద్ధం ప్రమాద భీమా సలహాసంఘం

పెన్నపురి, నవంబరు 21: — సుదూర రాష్ట్రం యుద్ధప్రమాద భీమా సలహాసంఘమున సభ్యులుగ యీ దిగువవారు ప్రభుత్వంవారిచే నియమింపబడిరి:—సి. ఎస్. కేశిడు, ఇ. కె. శ్రీనివాసు, ఇ. ఎస్. కనుహంటరు, రావిసాహెబ్ టి. ఎస్. కవాపాయుడల్యార్లు, హెచ్. ఎస్. టవుసు గారు. సర్-రిస్కు ఇండుకెన్సు ఆఫీసర్లు.

ఆంధ్రదేశ వార్తలు

నందికొట్కూరు

కర్నూలు, నవంబరు 16:— నందికొట్కూరు తాలూకా ఉపాధ్యాయ మహాసభ సందర్భమున రేపాటు చేయబడిన పోషక మహాజనసభయొక్క సమావేశము మొన్నసాయంత్రం నందికొట్కూరులో మదరాసు రెవన్యూబోర్డు సభ్యులు డబ్ల్యు. స్కాట్ బ్రౌన్ ఐ. సి. యస్. గారి అధ్యక్షతన జరిగెను. అనాథబాలుర విద్యాభివృద్ధిగూర్చి పలువురు మాట్లాడిరి.

నందికొట్కూరు తాలూకా ప్రాథమికపాఠశాలోపాధ్యాయ మహాసభ కర్నూలుజిల్లా విద్యాధికారియగు జనాబు యస్. యం. అన్సార్ సాహెబు అగ్రతనము మొన్నటి ఉదయం జరిగెను.

నందికొట్కూరు తాలూకా విద్యావస్తు ప్రదర్శనమును కర్నూలు కల్లాజడ్జియగు శ్రీ ఆర్. శివరామకృష్ణన్ ఐ. సి. యస్. గారు బహిరంగపరచిరి. (స్వ. వి.)

చీరాల

నవంబరు 16:— నిన్న జనాబు అబ్దులు వాహాబు సాహెబుగారి అధ్యక్షతను జరిగిన మహమ్మదీయులసభలో స్థానిక మస్లీంలీగు సంఘం పునరుద్ధరింపబడెను. జనాబ్ సౌదాగర్ ఖాసిం జేగ్ సాహెబుగారు అధ్యక్షులుగను, యం. ఎ. వాహాబు సాహెబు షేక్ ఫకరుద్దీను సాహెబుగార్లు ఉపాధ్యక్షులుగను, యం. ఎ. వదూద్ సాహెబుగారు కార్యదర్శిగను ఎన్నుకోబడిరి. చీరాలపై విధింపబడిన సమష్టి జరిమానా వసూలు సందర్భమున మహమ్మదీయులనుండి ఎట్టి మొత్తము వసూలుచేయకూడదని కోరుచు తీర్మానం చేయబడెను. (స్వ. వి.)

వెదపులివర్రు

రేపల్లె, నవంబరు 17:— స్థానిక బాలగంగాధరతిలక్ పుస్తకాలయం 21 వ వార్షికోత్సవం నిన్న శ్రీ తల్లావఝుల శివశంకరశాస్త్రిగారి అధ్యక్షతను జయప్రదంగా జరిగినది. మహాసభను శ్రీ తెలికిచర్ల వెంకటరత్నముగారు ప్రారంభించిరి. శ్రీ కనగాల రామకృష్ణగారు ఆహ్వాన సంఘోపన్యాసమును చదివిరి. శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మ, శ్రీ పెర్వు లక్ష్మీనారాయణ శర్మగార్లు ఉపన్యసించిరి.

శాస్త్రి శ్రీ ప్రయాగ సంగమేశ్వర శాస్త్రిగారు పాదుకాపట్టాభిషేకమును అరవకీర్తనలతో నారికథా కాలక్షేపమును గావించిరి. (స్వ. వి.)

పాలకొల్లు

నవంబరు17:—స్థానిక పురపాలక కార్యాలయములో సూపరువైజరుగా పనిచేయుచున్న శ్రీ కె. సత్యనారాయణ రిని గవర్నమెంటువారు ఇంజనీరుగా నియమించి విజయనగరము మున్సిపాలిటీకి ట్రాన్సఫరు చేసిన సందర్భమున పంచాయితీకోర్టు ప్రెసిడెంటుగారును శ్రీ బాలకుర్తి వంకట పద్మరాజులుగారు, వర్తకులను శ్రీ బంగారు మాణిక్యంగారును వీరికి అల్పాహారవిందొసగిరి. వీరి స్థానే యీమున్సిపాలిటీకి ఇంజనీరుగా నియమి. పబడిన దాక్షిణాత్యులను కున్నిరామన్ గారు యిక్కడకు ఎప్పుడు వచ్చెదరో తెలియుట లేదు. (స్వ. వి.)

కడప

నవంబరు 16:—కడప శ్రీ రామవిలాస సభవారిచే కడపలోను, ప్రొద్దుటూరిలోను యీనెల 12, 14 తేదీలందు చింతామణి నాటకము, కడప రిపన్యూక్లబ్బు సహాయమై ప్రదర్శింపబడెను. ఇందులో బిల్వమంగళపాత్రధారి శ్రీ ఎస్. ఎస్. రామన్నాయి కడప, అడ్వొకేట్ గారికి, రెండు చోట్లను సువర్ణపతకము లొసంగబడెను. (ఉ. వి.)

నవంబరు 17:— రాయలు, సజ్జలు, కొట్టాలం ఈ జిల్లానుండి ఇతర ప్రదేశములకు ఎగుమతిచేయకూడదని జిల్లా కలెక్టరుగారు ఉత్తరువుచేసిరి. (స్వ. వి.)

నెల్లూరు

నవంబరు 17:— నెల్లూరు మూలపేట శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి కళ్యాణమహోత్సవము నెనులివాహనంమీద జరిగినది. డైకసు రోడ్డు, చిన్నబజారు, శిఖరంవారివీధి, కామాటివీధి, పణసులవారివీధి, ఆచారివీధి మీదుగా ఊరేగింపు మూలపేటచేరెను. మేళములు, వాద్యములు వాయిస్తూ మసీదులమీదుగా పోయినవి. ఈ ఉత్సవము శాంతముగా జరిగినది. (స్వ. వి.)

మార్కాపురం

నవంబరు 14:—మొన్నటి దినం జరిగిన స్థానిక ప్రముఖుల సభలో ఈ గ్రామంలో ఆరోగ్య వారోత్సవములను డిసెం 7 మొదలు 13 వరకు జరుప తీర్మానింపబడి ఇందులకు ఒకసంఘం ఏర్పరుపబడెను. ఈ సంఘానికి మునిసిపలు చేర్మను పి. విశ్వనాథరావుగారు అధ్యక్షులుగను, బి. వి. చలపతిరావుగారు కార్యదర్శిగను ఎన్నుకోబడిరి. (స్వ. వి.)

బరంపురంలో తుపాను

సుమారు 20 లక్షల నష్టము

మనుష్యులు, పశువులు, పక్షులు మరణము అపారము

(స్వకీయవిలేఖరి)

బరంపురం, నవంబరు 17:— గత 15 వ తేది లగాయతు మబ్బుగాయుండి చిన్న యీదురు గాలి కొట్టి కొట్టి కడకు ఆ రాత్రి లగాయతు తుపానుక్రింద పరిణమించి 16 వ తేది ఉదయము 12 గంటల లగాయతు ప్రచండ జంఝామారుతము కొట్టుట ప్రారంభించెను. రోడ్లమీద పెంకులు ఎగిరిపోవుట, బోర్డులు, తడకలు, కర్రలు, చెట్లకొమ్మలు, లేపలు యివి అంతము లేకుండా ఎగురుటయేగాని మానవసంచారము మాత్రము మచ్చుకైనాలేదు. కొంపలే కూలుచున్నవో, గోడలే పడుచున్నవో, పిడుగులే పడుచున్నవో, అది ఎటువంటి ధ్వనియోగాని చెవులు గింగురుమను నట్లు 6 గంటలపాటు విరామములేకుండా ప్రతిధ్వనించెను.

ఇండ్లకు నష్టము

బెంగుళూరుపెంకు యిళ్లకునూత్రం పెంకులేకుండా ఎగిరిపోయెను. వర్షము కురియనిరోజులేదు. గోడలు కూలియో, పెంకులు ఎగిరిపోయో, కొంపలు పడిపోయో, చెట్లువిరిగి ఇళ్లు కూలిపోయో, మొత్తంమీద ఏదోకారణంచేత నష్టపోని యింటివాడు ఒక్కరూలేరని చెప్పుటలో అతిశయోక్తి లేదు.

గోడలుపడుట, ఇండ్లుకూలుట యీ కారణంగా చనిపోయిన మనుష్యులు, పశువులు అపారము. సాయంత్రము 5 గంటలకు గాలి యింకోవైపు తిరిగినది. ఆమారుటతోపాటు వర్షము కుంభపోతగా కురిసెను. రాత్రి సుమారు 9 గంటలకు గాలి కొంచెము శమించినా వర్షముమాత్రము వదలలేదు. వర్షము యీ సరికిన్ని కురియుచునే ఉన్నది. రైల్వేస్టేషన్, ఎలక్ట్రిక్ కంపెనీవారికి, మ్యూనిసిపల్ భవనములకు, బియ్యపు మరలు, వేరుసెనగ నూనెయంత్రములు, సినీమాహాల్సు, పాఠశాలలు మొదలైనవన్నియు చాలాభాగము నష్టము కొనెను. రైల్వేస్టేషన్ వింతరూపం దాల్చింది. టి. ఎన్. మూర్తి రైస్‌మిల్లు పైకప్పు లేకుండా ఎగిరిపోయింది. మిషినరీ పగైనా, గొడౌన్సులోని ధాన్యము చాలా నష్టమును పొందెను. జమాల్ మిల్సు, కృష్ణమూర్తి నాయుడు బియ్యం ఫ్యాక్టరీ కూడా నష్టపోయినది. కిల్లీకొట్లు అనేకంరూపులేకుండా శిథిలములై పోయెను. మాలగూడెం, కాపువీధి, కళాసివీధులలో కూలిపోయిన యిండ్లకు లెక్కలేదు. రోడ్లన్నియు గత 2 దినములైనట్టితో వాటి కొమ్మలతోను నిండియున్నవి. ఇప్పుడిప్పుడే రోడ్లు బట్టకు, మానవ సంచారానికి అర్హతగా ఉండేటట్లు బాగుచేయించుచున్నారు ఇంకను వర్షము గడలకపోవుటను బట్టి మరెన్ని కొంపలు కూలి, యింకెంతనష్టము కలుగవలసియున్నదో! ఇప్పటికి అంచనా కట్టగా షుమారు 20 లక్షల రూపాయిలకు నష్టం తక్కువ వుండదు. బరంపురం పునర్నిర్మాణము కావలసియున్నది.

బీదజనులు అనేకవేలమంది కొంపలు లేక వండుకొనుటకు వసతులు లేక ఆరాటపడుచున్నారు. అద్దెలకు యిండ్లు దొరుకుటలేదు. ధనవంతులసహాయం కడు అవసరమై యున్నది.

విశాఖపట్నం ప్రేమసమాజం

నవంబరు 16:—స్థానిక ప్రేమసమాజం ద్వితీయ వార్షికోత్సవం నిన్న సాయంకాలం జిల్లా జడ్జి పి. యన్. రాజస్వామిగారి అధ్యక్షతను జరిగెను.

ఈ సమాజంవారు జరుపుచున్న సాంఘిక సేవను ప్రశంసించుచు పలువురు రుపన్యసించిరి. సభానంతరము 'అస్పృశ్య విజయము' అను నాటకము ప్రదర్శింపబడెను.

ఇటీవల విశాఖపట్నం ప్రేమసమాజంవారు రంగూన్ రక్షణార్థులను, బీదలకు గావించిన సేవను గమనించి మదరాసు ప్రభుత్వమువారు. "గవర్నరుగారి యుద్ధనిధినుండి" రు.500/-లున్ను ఇండియను ఓవర్సీసు ఎవాక్యుయేషను రిలీఫు ఫండునుండి రు 1000/- లున్ను విరాళ మొసంగినట్లు ద్వితీయ వార్షిక నివేదికలో తెలుపబడెను.

We keep good time!



సర్వోత్కృష్టతకు సర్వత్రా అంగీకరింప బడినది:

మీ లెక్కడికెళ్లినా, యెంతోమంది వెస్టెండు గడియారాలు ధరించియుండటం మీరు తప్పక చూస్తారు. దీనికి వాటి నాణ్యతనము శీతోష్ణస్థితిలోను, యెంతమోటుగా వుపయోగించిన, నమ్మకంగా సరియైన టైము చూపుట, యెక్కువ కాలము మనుట, అందము కారణము. నిజానికి యీ గుణాలన్నీ ప్రతి వెస్టెండు గడియారములోను ధరల గ్రేడు వ్యత్యాసంలేకుండా వుంటై. కాబట్టి మీరు ఏ "వెస్టెండు" మోడలునైన పూర్తినమ్మకంతో కొనవచ్చును.

కోరినవారికి పవిత్రమైన కేటలాగు ఉచితము.

వెస్టెండు వాచ్ కంపెనీ,

బొంబాయి, — కలకత్తా.

WEST END WATCH Co
BOMBAY CALCUTTA

శుద్ధమైన అసలు ఆయుర్వేద ఔషధములు

అధ్యక్ష - డాక్టర్ జోగేశ్‌చంద్ర ఘోష్, యం. ఏ., ఆయుర్వేదశాస్త్రి యఫ్. సి. యస్. (లండన్) యం. సి. యస్.(అమెరికా), లోగడ భగల్పూర్ కాలేజీలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.

శుద్ధమైన అసలు ఆయుర్వేదౌషధములు అద్భుతంగా పనిచేస్తవి. కాని అట్లాంటి ఔషధాలు తయారుచేయటానికి శుద్ధమైన ఓషధులను నిర్ణీత పాళ్లలో వాడాలి. శాస్త్రీయపద్ధతులను సరిగా అనుసరించాలి. తయారుచేసేటప్పుడు తర్బీదునొందిన శాస్త్రజ్ఞుల అజమాయిషీ అవసరము. అవి అప్పుడే బాగా పనిచేస్తవి. బజారులో అమ్మే ఆయుర్వేదౌషధములు యీ ప్రకారంగా తయారుచేయకపోవటం, శోచనీయమైన విషయం. మీకు కావలసిన ఔషధాలను సాధన ఔషధాలయంలో కొంటే శుద్ధమైన ఔషధాలు మీరు బడయగల్గుతారు. సాధనయొక్క 30 సంవత్సరాల అనుభవమున్ను, ప్రపంచములో సమస్త ఆయుర్వేద ఔషధాలను చేయుటలో వారుగడించిన కీర్తి మీకు పూచీగా నుండును.

సాధన ఔషధాలయంలోనే ఔషధాలన్నీ తయారవుతవి. విఖ్యాత శాస్త్రజ్ఞుడైన డాక్టర్, జోగీస్‌చంద్రఘోష్‌గారి యజమాయిషీ క్రింద శాస్త్రయుక్తంగా తయారుచేస్తారు. అందుచేతనే, వ్యాధిని నివారించటలోను, ఆరోగ్యాన్ని తిరిగి చేకూర్చటంలోను అవి అంత గుణంగలవిగా వుంటవి. ఈ యుద్ధంరోజుల్లోగూడ, వాటి ధరలు హెచ్చించలేదు.

సాధన ఔషధాలయంయొక్క బ్రాంచీలు ప్రతి పట్టణంలోను, పెద్ద గ్రామంలోను వున్నవి. కొన్ని విదేశాలలోకూడా వున్నవి. రోగులకు ఉచితముగా చికిత్సచేయటానికిగాను, ప్రతిబ్రాంచిలో బాగుగా చదువుకున్న అనుభవముగల వైద్యులున్నారు. వ్యాధినిగురించి విపులంగా హెడ్డాఫీసునకు వ్రాసుకుంటే డాక్టరు ఘోషుగారే స్వయంగా ఔషధాన్ని నిర్ణయిస్తారు. ఔషధాలు వి. పి. పి. ద్వారా గూడ పంపబడును.

శారిబాదసార్స రక్తశుద్ధికి, సుక్రసంజీవన్ యౌవ్వనపటుత్వములకు, అర్స-బతి. మూలశంఖుకు, మృత-సంజీవని ఔషధీకృతమైన బలవర్ధక ద్రాక్షరసము, దేశానికి, దేశహితార్థానికి పాటుపడుచున్న గొప్ప దేశీయ సంస్థ.

సాధనఔషధాలయ-ఢాకా

ఇండియాలో అంతటను విదేశంలోను బ్రాంచీలు, ఏజన్సీలు వున్నవి.

మద్రాసు బ్రాంచి:—17-ఎ, బ్రాడ్వే. : : మైసూరు బ్రాంచి:—115, సంతపేట.

ఆంధ్ర, దత్తమండలములు, నైజాం రాష్ట్రాలకు సోల్ ఏజంట్లు:

శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ మార్టు, రేపల్లె, (గుంటూరు జిల్లా)

శ్రేష్టమైన
దేశీయ పానీయము
టోష్ టీ
ఆరోగ్యము, అందము ప్రశంసింపబడినవి



ఎ. టోష్ అండ్ సన్స్ : : కలకత్తా.

గోల్డెన్
మంచి గంధము
శ్రేష్ఠమైన టాయిలెట్ సబ్బు
శ్రేష్ఠమైన తెల్లని మంచి గంధపునూనెతోను ప్రత్యేక ద్రవ్యములతోను క్రొత్తపద్ధతిగా తయారుచేయబడినది.

అద్వితీయమైన ఆకారము, జాతనగల సరిక్రొత్త సబ్బు.



బెంగాల్ కెమికల్ వారి ప్రొడక్టు
మద్రాసు ఏజంట్లు:— యస్. వేశాయిగాండర్ అండ్ కంపెనీ,
17, సేలర్స్‌రోడ్, కీల్పాక్, మద్రాసు.

పరిస్థితులు చక్కబడినపుడు రవాణాలు ప్రారంభింపబడును.

వాటికి ఎట్టి స్వాగత మివ్వబడును!

HUNTLEY & PALMERS
BISCUITS
READING · ENGLAND ESTABLISHED 1826

Gharbinol (Regd)
A Unique Uterine Tonic

గర్భినోల్
(రిజిష్టర్డు)

గర్భాశయ సంబంధమైన జబ్బులకన్నిటికి శ్రేష్ఠమైన ఔషధము. వేలకొలది డాక్టర్లకును, వ్యాధిగ్రస్థులకును తృప్తి కలిగించినది. ఒకసారి ఉపయోగించినచో దీని గుణమును తెలుసుకొందురు. కెమిస్టు లందరి వద్దను దొరకును.

విజయ ఫార్మసీ,
తిరుచూరు.

Vijaya Pharmacy, Trichur.

రాష్ట్ర వ్యవసాయ సంఘం

మద్రాసులో స్థాపింపబడినది

మదరాసు, నవంబరు 21:—

బి. రామచంద్రరెడ్డిగారి అధ్యక్షతన నిన్న సాయంకాలం మౌంటురోడు భారత్ భవనములందు వివిధ జిల్లాల వ్యవసాయదారుల ప్రతినిధులు గల మదరాసు వ్యవసాయదారుల సంఘం స్థాపించబడెను. నిన్న జరిగిన ప్రారంభసమావేశమునకు చాలమంది ప్రతినిధులు వచ్చిరి.

రామచంద్రరెడ్డిగారు ఉపన్యసిస్తు, వ్యవసాయార్థికాభివృద్ధి యే ఈసంఘంయొక్క ముఖ్యోద్దేశమని తెలిపిరి. వ్యవసాయదారులు ఒండొరుల అభివృద్ధికి తద్ద్వారా సంఘాభివృద్ధికి పాటుపడవలెనని కోరిరి. ప్రభుత్వంవారు పంట లభివృద్ధిచేసే ప్రచారం ప్రారంభించి, శిస్తులు తేని పొకర్యాలు యిస్తున్నందున, పరిశ్రమలకు పోవటంటి పెట్టబడిని పంటలు పండించుటకు వినియోగించాలనిరి.

వ్యవసాయదారులు తమ శక్తివంతా వినియోగించి ఎక్కువపంట పండించాలనియు, ప్రభుత్వంవారిని అవసరమయిన సౌజన్యాలు చేయుమని కోరుచుకు సభలో తీర్మానించబడెను.

సంఘానికి అధ్యక్షులుగ బి. రామచంద్రరెడ్డిగారును, కార్యదర్శిగ డి. మునికన్నయ్యగారును ఎన్నుకొనబడిరి.

ఎ. ఆర్. పి. ప్రాక్టీస్

మదరాసు, నవంబరు 20:—

ఎ. ఆర్. పి. కంట్రోలరు యీ క్రింది ప్రకటన గావించుచున్నాడు:—

విమానదాడిబాకా పనగానే రక్షణస్థలములందు ప్రజలు వెంటనే వెళ్లి దాగుకొన్న యెడల అనేక ప్రాణాలు రక్షించుకో వచ్చును. ప్రజలకు యీ విషయమున అనుభవము కలిగించుటకు నవంబరు 25 వ తేదీ మధ్యాహ్న 12 గంటలు సాయం 7 గంటల మధ్య కాలములో మదరాసునందు రక్షణస్థలములలో వెళ్లి యుండే ప్రాక్టీసు జరుగును. అపుడు ఎప్పటివలె విమానదాడి బాకా మొదట భద్రనాదము, తరువాత హెచ్చు తగ్గనాదము, మళ్లీ భద్రనాదము వినిపింపబడును. ఆ సమయమున ఏ. ఆర్. పి. పనులేమీ జరుగవు.

ఉద్యోగుల మార్పులు

కె. గోపాలమీనన్‌గారు, పెలవుమీద రాగానే కడపజిల్లా సబ్జడుగా నియమింపబడిరి.

ఇ. పీరభద్రపిళ్లైగారు డి. ఆర్కాటు నుండి ఉత్తర ఆర్కాటుజిల్లా డిస్ట్రిక్టుకలక్టరుగ మార్చబడిరి.

వెండిఅమ్మకం

ప్రభుత్వవిధానం మారవలెను

భారతవాణిజ్యసంఘ సూచనలు

న్యూఢిల్లీ, నవంబరు 20:—

భారతవాణిజ్య సంఘముల ఫెడరేషను కమిటీ భారతప్రభుత్వమున కొకలేఖ వ్రాయుచు, యీదేశంలో వెండికిగల ప్రత్యేక పరిస్థితిని గమనించి లండనులో వెండి నమ్ముటకు యీప్రభుత్వం బ్రిటిషుప్రభుత్వంతో చేసుకున్న యేర్పాటును గురించి పునరాలోచన జేయవలె నని సూచించిరి.

1935 లో ఇండియా రిజర్వుబ్యాంకును స్థాపించిన తరువాత పేపరు కరెన్సీ రిజర్వు నిలవ బాపతు భారతప్రభుత్వం వెండి లండనులో యెంతో నిలవఉన్నది. ఒకకోటి ఔన్సులున్నట్లు తెలియును. ప్రపంచంలో వెండి అమెరికా ఇండియాలలో ఎక్కువగా ఉంది. అమెరికావారు వెండిని బ్రిటిషుప్రభుత్వానికి అరువుకవులు పద్ధతి నీయ నిశ్చయించక పోవటంచేత బ్రిటను లండనులోని ఇండియా పెండిసరుకుపై యుద్ధపరిశ్రమల అవసరముల కాధారపడవచ్చు వెండివిషయంలో ఇండియాకు అనుకూల పరిస్థితి ఉన్నా లాభం ఏమీ కనిపించటం లేదు. లండనులో ఔన్సు 23½ పెన్నీలకు అమ్మేటట్లు ఇండియా ప్రభుత్వంవారు బ్రిటిషుప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నారు. ఇండియాలో అమెరికాలో వెండిధర పెరిగినా ఇంగ్లండులో ఇండియా వెండిధర మారలేదు. దాంతో యీ దేశానికి నష్టంఉంది. అందుచేత మిత్రమండలి దేశాల మార్కెట్టులో వెండి కెంత గిరాకీ ఉందో గమనించి ప్రభుత్వంవారు లండనులో నిలవఉన్న వెండికి తగ్గధర వచ్చేటట్లు చూడవలెన. లేకుంటే ఇండియను ట్రెజరీకి చాలానష్టము గలుగగలదు. మిత్రమండలికి బ్రిటిషుప్రభుత్వానికి ముఖ్యంగా వెండి యుద్ధపరిశ్రమలకు గానలసినలో హామని తెలిసినప్పటికి యెక్కువధరకు కొనే దేశాలుండగా యింతతక్కువధరకు అమ్మటం కూడదని యీ కమిటీవారభిప్రాయపడుచున్నారని తెలియజేసిరి.

భాగల్పూరు జెయిలు తిరుగుబాటుకేసు

ముగ్గురికి ఉరిశిక్ష, ముగ్గురికి యావజ్జీవ శిక్ష

భాగల్పూరు, నవంబరు 18:—

భాగల్పూరు సెంట్రలు జెయిలులో సెప్టెంబరు 5 వ తేదీన కొందరు ఖైదీలు యిద్దరు జెయిలు ఉద్యోగులను చంపి, ఆస్థితగుల పెట్టి, పారిపోవ ప్రయత్నించి యుండిరి. వారిపైగల కేసును జిల్లాజడ్జి 24 దినములు 76 గురు సాక్షులను విచారించెను.

3 గురికి ఉరిశిక్ష. 3 గురికి యావజ్జీవం శిక్ష, 25 గురికి 5 సం॥ నుండి 3 సెలవరకు వేరు వేరు శిక్షలు విధించిరి. 15 గురినివిడచిరి.

గిండి గుర్రపు పందెములు

మొదటిదినం ఫలితాలు

మదరాసు, నవంబరు 22:—

నిన్నటిదినం గిండిలో గుర్రపుపందెములు ప్రారంభమైనవి. మొదటిదినం ఫలితాలు ఈ దిగువ ప్రకటింపబడినవి.

చామనుప్లేట్ - 5 ఫర్లాంగులు

1. కరంఅల్ రహీమాను (శంకరు) 2. వాపియా (బాబాఖాన్) 3. హెచెంటే (అబ్దులు సత్తారు) డివిడెండులు విన్ రూ 122 ప్లేసులు రూ 50 రూ 18.

వెల్‌కింప్లేట్ - 5 ఫర్లాంగులు

1. స్నోయ (హెచ్. బ్లాక్) 2. అప్సాపి (వైట్‌సైడ్) 3 స్టార్‌రూచి (డి. బెంజిమను) డివిడెండులు. విన్. రు 34 లు. ప్లేసులు రు 20 లు, రు 18 లు.

ఎగ్మూరు ప్లేట్ - 5 ఫర్లాంగులు

1 ఫిలింస్టార్ (వైట్‌సైడ్) 2 జాన్ రోజ్ (ఎ. సత్తర్) 3 హ్యూడార్ (జె. ఒనీలు) డివిడెండులు విన్ రూ 46 ప్లేసులు రూ 14 రూ 42 రూ 28.

జీలం ప్లేట్-1 మైలు

1 సుల్తాను (హెచ్. బ్లాక్) 2 జాడి ఇల్‌నల్ (జె ఒనీలు) 3 కిక్‌గతబాన్ (ఎ. ధాంసను) డివిడెండులు. విన్ రూ 106 ప్లేసులు రూ 26 రూ 14 రూ 28.

గురిసాన్ ప్లేట్-6 ఫర్లాంగులు

1 సాహబు ఆఫ్ ఫరాట్ (హెచ్‌బ్లాక్) 2 నైట్‌హాక్ (వైట్‌సైడ్) 3 యూనూస్ (డి. బెంజిమను) డివిడెండులు విన్ రూ 194 ప్లేసులు రూ 50 లో 16 రూ 70.

ఆగ్రాప్లేట్ - 5 ఫర్లాంగులు

1 ఒపరుయిండరు (బేరు) 2 మాగ్నెటి (ఫాక్సు) 3 వైట్‌నల్ (బాబఖాన్) డివిడెండులు విన్ రూ 50 ప్లేసులు రూ 18 రూ 46 రూ 40.

డబులు ఈవెంటు రూ 222 ట్రిబిలు ఈవెంటు 1235.

మరల 28 వ తేది శనివారంనాడు పందెములు జరుగును.

బూనా-గోనా

(1-వ పేజి తరువాయి)

2½ వేలు న్యూగినీలో ఇంతవరకూ నష్టమైనది.

కకోడావద్ద 1 వెయ్యి సేన పోయింది. మిల్నే సముద్ర ప్రాంతంలో 700 మంది యున్నూ ఆయిపీగారీవద్ద 700 మంది యున్నూ జపానుసైనికులు నష్టమైరి.

మిత్ర విమానదాడులు

గాబాలుమీదను, కోపింగులోని విమానాశ్రయములమీదను న్యూబ్రిటను ఫీదీవిలోని నూనటూటో మీదను బావుకావుమీదను అమెరికను విమానాలు బాంబులు వేసెను, ఒక జపాను పోరాట విమానం పడగొట్టబడెను.

శాలమనుదీవుల యుద్ధం

అమెరికను సేనల పురోగమన

వాషింగటను, నవం 21:—

గ్వెడాలుకెనారుదీవిలో హెండర్సను విమానాశ్రయమునకు పశ్చిమంగానున్న అమెరికను సేనలు కొంత ముందుకు సాగిపోయెను. క్రూజు అగ్రమునకు పడమరగా ముందుకుపోయెను. ఇటటిపోరాటంలో 85 మంది జపానుసైనికులు మరణించిరి.

బూయిను ప్రాంతంలో 3 జపాను విమానాలు పడగొట్టబడెను.

జపాను నష్టం

సాలమనుదీవులవద్ద ఇటీవల జరిగిన నౌకాయుద్ధంలో జపానువారికి కలిగిన నౌకానష్టము మొదట కొంత ప్రకటింపబడెను. గత గురువారంనాడు తిరిగి మరికొంత శత్రు నౌకానష్టముగూర్చి ప్రకటింపబడెను. మొదట ప్రకటింపబడిన నష్టములకంటె అధికమైన క్రొత్త వివరములే గురువారంనాడు ప్రకటింపబడెనని అమెరికను నౌకాదళాధిపతి యగు నైసు అడ్మిరలు హాల్సీగారు చెప్పిరి.

కరాచీయందు పోలీసువారు 3 చోట్ల సోదాచేసి, తోటాలు ప్రేలుడు వస్తువులను జప్తుచేసి యిద్దరిని అరెస్టుచేసిరి.

లక్షలకొలది జనులకు ఉపయోగపడుచున్నది

మెకానిక్ మేనేజరు, మద్రాసు. "నేను యీ కంపెనీ వైద్యశాలను వల్లి వీరికి లభించిన నేలకొలది యోగ్యతాపత్రములను చూచితిని" హకీమ్ ఎం. ఏ. రజిక్. కరాచి. "అనేక వ్యాధిగ్రస్థులు ఈ మందును ఉపయోగించుటచే గుణము గలిగినది" వైద్యపండిత ఎ. డి. శర్మ ప్యాట్ నరివ్. "దీనికి సరియైనమందు లోకములో లేకలేదు." "హకీమ్ ఎ. ఎచ్. కాన్ జహుగిర్ బాడ్" ఆశ్చర్యము గలిగించు గుణము ఈమందులో యున్నది.

నేను నేటివ్ డాక్టరును గాను, ఆంగ్లేయవైద్యుడను గాను, కేదునడతలచే రాత్రులయందు యింద్రియ స్కలనమై సుందరపుంస్త్వము పోగొట్టుకొనస్థితికి వచ్చితిని రహస్యముగ వేలకొలది డాక్టరులవద్ద చికిత్స పొందియు గుణము తెలకపోయెను. దృష్టవశాత్తుగ పెహవరులో ఒక మహాత్ముని దర్శించు భాగ్యము నాకు గలిగినది. నేను అతనికి నా దేహస్థితి పూర్తిగా, వివరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, సేవించుటకు ఒక మందును, పైపూతకు ఒక మందును శిక్షణచేయు పద్ధతిని చెప్పిరి. నేను అట్లేచేసి ఉపయోగించుటకు మొదలుపెట్టితిని.

7-వ దినమే నాయందు క్రొత్త యౌవనము గలిగింది. కొన్ని పొడులను సేవించిన వెంటనే యింద్రియస్కలనము నిలిచెను. 21 దినములు మందు సేవించితిని. దినమునకు 4 శేరులపాలు జీర్ణము చేసుకొనుశక్తి గలిగెను. కండ్లలో ప్రకాశమును ముఖమునందు వర్చస్సు గలిగెను. బలము, వీర్యశక్తి పొందినాను. జనుల మేలు కొరకు నే నీప్రకటన చేస్తాను. పుంసత్వమును గోలుపోయి, వేలకొలదిరూపాయలు ఖర్చుచేసి, గుణము పొందనివారికి ఔషధమును సేవించిన తప్పక గుణము గలుగును. దీనిధర చాల తక్కువ. విదేశీయు ఆశ్చర్యముతో అడ్వాన్సు పంపవలెను.

గ్యారంటీ:
ఈమందుచే మీకు గుణము గలుగనిచో మందు ధరను మీకు వాపసు చేసెదను వేలకొలది డాక్టరులు దీనిని శిఫారసు చేసెదరు.

ముఖ్య గమనింపు:
వరసుల బలహీనత, నపుంసకత్వము, మొదలగు వ్యాధులకు ఉపయోగింప దగినది. మేహవ్యాధులకు ఉపయోగింపవచ్చును. మంచి రక్తమును అభివృద్ధిపరచును.

యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 3/-
పైపూతకు ఉపయోగించు తైలము రు. 3/8/-

వివరములకు, Manager,
DARUL-SHAFA GOLIAN (REGD.) A. P. M. BATALA, PUNJAB.
దరుల్ - షఫా గొలియన్ (రిజిష్టర్డు) ఎ. పి. యం., బాటాల, పంజాబు.

40 లక్షల రూపాయిల ఆస్థులు కలిగియున్న
"ఆంధ్ర" భీమా పట్టాలు యీ క్లిష్ట సమయములో మీకు రక్షణ యొసగుచున్నవి
మామూలు ప్రజలకు యుద్ధ పరిస్థితులలో గూడ అదనపు ప్రిమియం లేదు
భీమా చేయువారికి చక్కని సలహాలు ఉచితముగా యివ్వబడును
నేడే వ్రాయుడు:
ది ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
బందరు.
సమర్థతగల ఏజెంట్లకు చక్కని అవకాశములు ఉన్నవి.
మా ఆఫీసులు:
బరంపురం (బెంగాల్) బరంపురం (గంజాం) లాహోర్, నాగపూర్, మద్రాసు, ఎన్నూరు, అనంతపుర, బెజవాడ వగైరా.

FREE!! Gold Talisman (Govt. Registered) given by a sage in the palace of a Maharaja. Infallibly cures any disease and fulfils all desires. SHAKTI BHANDAR (Estd. 1928) P. O. Auliabad (Sylhet) Assam.

భగవద్గీత - బైబిల్ - కొరాను
సింపు బ్యాలికో; క్లాజు 1036 పుటలు రూ. 4-8-0
శ్రీ కృష్ణచైతన్యావతారము
సింపు బ్యాలికో మనూరు 520 పుటలు ,, 2-8-0
రెండు ఒకసారి కొనువారికి రు. 6-0-0
పోస్టేజి ఖర్చు రు. 1-2-0.
వి. వి. రత్నశర్మ, దుర్గాగ్రహారం, బెజవాడ.

ఆర్డినెన్సు ప్రాతకేసులకు వర్తింపదు

పాట్నా హైకోర్టు తీర్పు

పాట్నా, నవంబరు 21:—

1942 సంవత్సరపు రెండవ ఆర్డినెన్సు (1942 సంవత్సరపు 42 వ ఆర్డినెన్సు ప్రకారం సవరింపబడినది.)

అమలుజరుపుట విషయంలో సక్రమంగాలేదని నిర్ణయించుచు పాట్నా హైకోర్టు ప్రధానన్యాయమూర్తి ఫజలు అలి, న్యాయపర్మగార్లు నేడు తీర్పు చెప్పిరి.

ఆర్డినెన్సు గవర్నరుగారు అమలు జరుపుటకు అధికారంగలదు కాని, అది పుట్టకపూర్వం మేజస్ట్రీటులు విచారణ ప్రారంభించిన కేసులనుగూడ దాని ప్రకారం శిక్షలు మేజస్ట్రేటుల సత్వరవిచారణకు మార్చుటకు వీలులేదని న్యాయమూర్తులు నిర్ణయించిరి.

కాంగ్రెసు ఉద్యమానికి సంబంధించిన కేసులను అత్యవసరంగా శిక్షలు మేజస్ట్రీటులు విచారించుటకు సదరు ఆర్డినెన్సు అధికారమిచ్చుచున్నది.

పత్రికా సంపాదకుల స్థాయిసంఘ సమావేశం

కరాచి, నవంబరు 21:—

అఖిలభారత పత్రికాసంపాదకుల మహాసభ స్థాయిసంఘసమావేశం జరుగనున్నదని తెలియుచున్నది. ఈ విషయమై సంఘమంత్రి గజ్దరుగారు మహాసభ అధ్యక్షులు శ్రీ కె. శ్రీనివాసనుగారికి ఒక లేఖ వ్రాసినట్లు కూడ తెలియుచున్నది.

గనేరియా మూత్రవ్యాధులు క్రొత్తవైనను ప్రాతవైనను
అమోఘముగా కుదర్చును
ఈశ్వర్సు గనోక్వెన్
ఈశ్వర్ ఫార్మసీ
పి.బి. 127 మద్రాసు



పోస్టేజి 8 అణాలు
టి.సి.యస్.
నిరపైన్ మెటల్ చైన్లు
13 రూ 8.
2 సం గ్యారంటీ
కొనుటలాగు పుచితము
టి.సి. నాగలింగప్ప అండ్ కంపెనీ
289. వాల్ టాక్సు రోడు, పి.టి. మద్రాసు.
శ్రీ కె. యస్. తిమ్మప్ప శెట్టిగారు,
ఆఫ్రికన్ హౌస్ బిల్డింగు, బెజవాడ.

జిమున
ఘనాకామలం
పుండ్లు, కోతలు, కాల్పులు, గజ్జి, కర్పాస్, నల్లి, మూలవ్యాధి, నొప్పులు, వాపులు, రక్తగడ్డలు, యివి అని అనవేల సమస్తచర్మవ్యాధులను మాన్పుటయందు దీనికిమించినది లేదనియులేదని హిందూదేశమందంతటను ఖ్యాతి గాంచినది. జమున అన్నిచోట్ల దొరుకును.
వెల పెద్ద డబ్బి రు. 0—12—0
చిన్న డబ్బి రు. 0—2—3
తయారుచేయువారు:—
పిఠె కెమికల్ వర్క్సు,
గుంతకల్ (ఇండియా.)

ఆర్షరసాయనశాల,
ముత్యాల.
ఆయుర్వేదౌషధములకు నిలయం
బహిష్టు, గర్భము శీఘ్రనూచే పైకము 4, 5, రూపాయలైనా విలిచిపోయినను "రుతు ప్రవర్తిని", గర్భస్రావకరిష్టర్తు, నివారించును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0. "వర్మతి" గర్భస్థ సంతాన నిరోధము పెంటు రిజిష్టర్డు గర్భస్రావాలు, ఆరోగ్యమును, రెండవ గర్భము ప్రాప్తమును తీసివేయు. శాశ్వతముగా నుండుటకు రు. 3/- శాశ్వతి 1 సం రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయబడును.
KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road (A.P.M.) Calcutta.
Phone South 308.

Printed & Published by S. Sambha Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.